## వార్తాప్రభ - పంచాంగం

**25-7-2024 గురువారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : పంచమి 01.59 వరకు,

నక్షత్రం : పూర్వాభాద్ర సా.4.16 వరకు

వర్జ్యం : రా.11.42-1.10 వరకు

దుర్ముహూర్తం : 8.19 నుండి 09.10 వరకు

రాహుకాలం : మ. 2.00 - 3.37 వరకు

మంచి సమయం : ప.8.45 నుండి 9.25 వరకు

సూర్యోదయం : 5.41కి

సూర్యాస్తమయం : 6.37కి




వార్తాప్రభ
తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో గౌరవం పెరుగుతుంది. మరోవైపు వ్యాపారులు ఈరోజు మంచి లాభాలను పొందే అవకాశం ఉంది. మీరు కొత్త ఒప్పందాలను చేసుకునే అవకాశం ఉంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సామాజిక సేవలో ఎక్కువ సమయం గడుపుతారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల నుంచి పూర్తి సహకారం అందుతుంది. ఈరోజు వ్యాపారం చేసే వ్యక్తులు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి నిపుణుల సలహా తీసుకోవాలి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు మంచి లాభాలొస్తాయి. వ్యాపారంలో మీరు కొన్ని కొత్త ఒప్పందాలు ఖరారు చేస్తారు. ఇది మీకు మనస్సులో ఆనందాన్ని కలిగిస్తుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే శత్రువులు మీపై కుట్రలు చేయొచ్చు. అయితే మీరు వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలి. అప్పుడే మీరు దీనిని నివారించగలరు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు, వ్యాపారులకు పురోగతికి అవకాశాలు లభిస్తాయి. ఈరోజు మీరు వారి ప్రణాళికలపై పని చేసే వ్యక్తులను చూస్తారు. ఇది మీ మనస్సులో ఆనందాన్ని కలిగిస్తుంది. తొందరపాటుతో చేసే పని సమస్యలను పెంచుతుందని గుర్తుంచుకోండి.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతారు. కానీ సాయంత్రం నాటికి, పెద్దల సలహా తీసుకున్న తర్వాత, మీ ఆందోళనలు తొలగిపోతాయి. మీకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

**తులా రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు పెండింగులో ఉన్న పనిని పూర్తి చేసే అవకాశం ఉంది. మీరు ఈరోజు ఏదైనా పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే, ఈరోజు సమయం అనుకూలంగా ఉంటుంది. చాలా రంగాల్లో అదృష్టం కలిసొస్తుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా కష్టంగా ఉంటుంది. కాబట్టి ఆలోచించకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోకండి. లేకుంటే అది మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తుంది. వ్యాపారంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి ఈరోజు మీకు మీ తండ్రి సలహా అవసరం.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఏదైనా చట్టపరమైన వివాదం ఉంటే, అది ఈరోజుతో ముగుస్తుంది. ఆర్థిక పరంగా మంచి లాభాలొస్తాయి. ఈరోజు మీ జీవిత భాగస్వామితో కొంత విభేదాలు ఉండొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశిలో వ్యాపారులకు ఈరోజు చాలా మంచి ఫలితాలొస్తాయి. మీకు అన్ని రంగాల్లో మంచి అవకాశాలొస్తాయి. ఈ సమయంలో త్వరగా నిర్ణయాలు తీసుకోవాలి. ఏదైనా పెట్టుబడుల విషయంలో సమయం అనుకూలంగా ఉంటుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో విజయం సాధిస్తారు. బీమా ఫైనాన్స్ రంగంలో ఉండే వ్యక్తులకు ఈరోజు గొప్ప ఫలితాలు రావొచ్చు. వ్యాపారానికి సంబంధించి కొంత ప్రయాణం చేయాల్సి రావొచ్చు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అన్ని సమస్యలకు తమ తెలివితేటలతో పరిష్కారాన్ని కనుగొంటారు. దీంతో మీ మనసులో సంతోషంగా ఉంటుంది. ఈరోజు మీ విజయాన్ని చూసి ప్రజలు మీ పట్ల ద్వేషం కలిగి ఉంటారు.


పోతిన కుమార్
సెల్ : 6300148993
9014094388



విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA



Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


# బాల్యవివాహాలపై విద్యార్థినులకు అవగాహన ఉండాలి-జి.మోహన్ బాబు

- చదువుకునే వయస్సులోనే వివాహ బంధం పేరుతో బంధనం వేస్తున్నారు - ఎంపిపి వి.లక్ష్మీ తిరుపతమ్మ
- తల్లిదండ్రుల అవగాహన రాహిత్యంతో నే బాల్యవివాహాలు జరుగుతున్నాయి - సిడిపిఒ కె.పుష్పలత
- ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై అవగాహన సదస్సు









**జి.కొండూరు,జూలై 24 (వార్తాప్రభ) :** బాల్యవివాహాలపై విద్యార్థినులకు పూర్తి అవగాహన ఉండాలని ఎన్టీఆర్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి,జి.కొండూరు మండల ప్రత్యేక అధికారి జి.మోహన్ బాబు అన్నారు. ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలోని జి.కొండూరు,వెలగలేరు సెక్టార్ల సూపర్వైజర్లు డి.జోజి కటాక్షం, ఐ.అన్నమ్మ ల ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బాల్యవివాహాలు వల్ల కలిగే దుష్పరిణా మాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సు కు మండల ప్రత్యేక అధికారి మోహన్ బాబు తో పాటు ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు,తహశీల్దార్ వి.వి.ఎల్. నరసింహారావు ,మండల విద్యాశాఖ అధికారి -2 వీరాస్వామి విచ్చేశారు. సిడిపివో కె.పుష్పలత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో మండల ప్రత్యేక అధికారి మోహన్ బాబు మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098, అలాగే 100 మరియు 112 కు ఫోన్ నంబర్లను సంప్రదించవ చ్చన్నారు.బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు.ఎంపిపి వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ చదువుకునే వయస్సు లోనే వివాహ బంధం పేరుతో బంధనం వేస్తున్నారని అన్నారు.తల్లిదండ్రులు ఆలోచించకుండా, ఉన్నత చదువులు చదివించకుండా,ఉద్యోగాలు చేయనీయ కుండా మైనార్టీ తీరకముందే పెండ్లి చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నా రని తెలిపారు.అయితే చదువు పై శ్రద్ద పెట్టి బాగా చదువుకుంటే తల్లిదండ్రులు పెళ్లి ఆలోచన చేయకుండా ఉన్నత చదువులు చదివించే అవకాశం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటోందనీ, ఐసీడీఎస్ ద్వారా బాల్య వివాహాలపై వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంద న్నారు. సిడిపివో పుష్పలత మాట్లాడు తూ బాల్య వివాహాలు చేయడం వల్ల వారిలో అనారోగ్య పరిస్థితులతో పాటు దీర్ఘకాలిక మానసిక, శారీరక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.18 ఏళ్లు నిండ ని ఆడపిల్లలకు పెళ్లిళు చేయాలని చూసే తల్లిదండ్రులు ,పోత్సహించిన వారు శిక్షార్హులని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివా హాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే సమాచారం తెలియ జేయాలని కోరారు.ప్రస్తుతానికి బాల్య వివాహాలు తగ్గినా,ఇంకా కొన్ని మారుమూల ప్రాంతాల్లో ఆడపిల్లల తల్లిదండ్రులు అవగాహన రాహిత్యంతో తమ పిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు జరిపించేందుకు ప్రయత్నిస్తున్నా రని తెలిపారు.అనంతరం బాల్య వివాహం నేరం,చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన, చేసుకున్న, ప్రోత్సహించినా రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదా లతో విద్యార్థులతో కలిసి అధికారులు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సదస్సు లో మండల పరిషత్ పర్యవేక్షణ అధికారిణి ఈశ్వరి దేవి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల శ్రీలత, పిడిఎస్ డిటి మాధవి లత, అంగన్వాడీ కార్యకర్తలు బి.వాణి, ఈ నాగమణి, బి. జయకుమారి, కె. హేన,పి.విష్ణు చందన, వి.విజయనిర్మల,యమ్. మేరీ, బి.జ్యోతి విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యంకి వెంకట రమణయ్య జయంతి



**విజయవాడ, జూలై 24 (వార్తాప్రభ) :** స్థానిక బందర్ రోడ్ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయం నందు గ్రంధాలయ పితామహ అయ్యంకి వెంకట రమణయ్య 134 వ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో సరస్వతీ సామ్రాజ్య అధ్యక్షులు అయ్యంకి మురళి కృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేసి, అయ్యంకి వెంకట రమణయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మురళి కృష్ణ మాట్లాడుతూ తన తాత గారు అయిన అయ్యంకి వెంకట రమణయ్య గురించి వివరిస్తూ ఆయన 19 ఏటనే బిపిన్ చంద్ర పాల్ ని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవ వైపు అడుగు వేశారని తెలిపారు. దేశమంతా గ్రంధాలయాలను స్థాపించిన వ్యక్తిగా , గ్రంధాలయ పితామహ గా పేరు గడించారు అని తెలిపారు, విజయవాడ లోని రామ్మోహన్ గ్రంధాలయం స్థాపనలో అయ్యంకి గారి కృషి ఎనలేనిది పేర్కొన్నారు. అటువంటి మహనీయునికి మనవడిగా పుట్టటం తన పూర్వజన్మ సుకృతం అని అందుకు తనకి గర్వంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు అందరూ గ్రంథాలయంలో చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూన్నాను అని అన్నారు. గ్రంధాలయ అధికారిణి రమాదేవి మాట్లాడుతూ గ్రంధాలయ ఉద్యమం, గ్రంధాలయ సంఘాల స్థాపన మొదలగు వాటికోసం అయ్యంకి చేసిన కృషి, సేవలు ఎనలేనివి అని పేర్కొన్నారు. 1914 లో నవంబర్ 14 న ప్రథమ ఆంధ్ర రాష్ట్ర గ్రంథ భాండాగార ప్రతినిధుల మహా సభను విజయవాడ లో నిర్వహించారు అని తెలిపారు. అందుకు గుర్తుగా 1968 నుండి గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహిస్తూ ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్దిని, విద్యార్థులు , ఉపాధ్యాయులు , గ్రంధాలయ అధికారిణి కె. రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు

# పచ్చదనం ప్రగతికి పునాది: జెసి నిషాంతి



**అమలాపురం,జూలై 24 (వార్తాప్రభ) :** పచ్చద నమే ప్రగతికి పునాదని పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని పచ్చదనాన్ని ప్రకృతిని కాపాడుకోవచ్చనని జిల్లా జాయింట్ కలెక్టరు టి.నిషాంతి పేర్కొన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టరుగా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన టి. నిషాంతి పర్యావరణ పరిరక్షణ పచ్చదనంలో భాగంగా తమ వంతు సామాజిక బాధ్యతగా కలెక్టరేట్ ప్రాంగణంలో ఫలసాయాన్ని ఇచ్చే కొబ్బరి, జామ,మామిడి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతుల్యతను జీవవైవిద్యాన్ని కాపాడే దిశగా సామాజిక బాధ్యతను గుర్తేరిగి ఫల సాయాన్ని ఇచ్చే మొక్కలు విరివిగా నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి పచ్చదనాన్ని పెంపొందించాలని ఆమె పిలుపు నిచ్చారు. కలెక్టరేట్ ప్రాంగణం అంతా పచ్చదనంతో నింపాలని ఆమె సూచించారు.మన చుట్టూ ఉన్న వృక్ష సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యతన్నారు.నేటి ఆధునిక యుగంలో వివిధ రకాల కాలుష్యంతో పర్యావరణం పూర్తిగా కలుషితమైందని దానివల్లనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరు జీవన శైలిలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు బాధ్యత వహించాలన్నారు.కాలుష్య కారకమైన వస్తువుల వినియో గాన్ని విడనాడాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి తీవ్ర అనర్థాలు జరుగుతాయని, జంతువులకు ముప్పు తప్పదని పేర్కొన్నారు. మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించాలని పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి చెట్లు ప్రధాన ఆధారమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అమలాపురం ఆర్డీవో జీ కేశవర్ధన రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# జెసి గా నిషాంతి బాధ్యతలు



**అమలాపురం,జూలై 24 (వార్తాప్రభ) :** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతనంగా ఏర్పడిన తరువాత 3వ జిల్లా జాయింట్ కలెక్టరుగా టి. నిషాంతి బుధవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా జాయింట్ కలెక్టరు చాంబర్ నందు కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టరుగా పదవి బాధ్యతలు స్వీకరించారు. తొలుత వేద పండితులు పూర్ణకుంభంతో జెసి శ్రీమతి టి . నిషాంతి వారికి స్వాగతం పలికిన పిదప వేద పండితుల వేద మంత్రోచ్ఛారణ నడుమ పూజాది కార్య క్రమాలు నిర్వహించి ఆమెకు ఆశీర్వ చనాలు పలికారు. తమిళ నాడుకు చెందిన టి. నిషాంతి 2017 ఐ ఏ ఎస్ బ్యాచ్ కు చెంది ఆంధ్ర ప్రదేశ్ కేడర్ లో తొలుత ప్రకాశం జిల్లాలో సహాయ కలెక్టరుగా శిక్షణ పొందారు. తదుపరి పెనుగొండ సబ్ కలెక్టరుగా పని చేశారు. అదేవిధంగా అనంతపురం జిల్లాలో గృహ నిర్మా ణ సంస్థ జాయింట్ కలెక్టర్ గా పని చేశారు. నంద్యాల జాయింట్ కలెక్టర్ గా పని చేశారు. అమరావతిలోని రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయంలో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తూ బదిలీపై డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా నియమింపబడ్డారు. ఉత్తమ అధికారిగా కూడా టి. నిషాంతి పేరు ప్రఖ్యాతులు గడించారు. తొలుత స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంక టేశ్వర్లు, రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎస్ సుధా సాగర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎం.దుర్గారావు దొర, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.లక్ష్మీనారాయణ తదితరులు ఆమెకు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# మహిళలకు కుట్టు శిక్షణ అందించిన ప్రేమాంజలి




**పెడన,జూలై 24 (వార్తాప్రభ) :** ప్రేమాంజలి సామాజిక సేవా కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ అందించడం జరిగింది. పట్టణంలో ఇప్పటికే టైలరింగ్లో శిక్షణ పొందిన 11 మంది పేద మహిళలకు కుట్టు మిషన్ను అందించారు. ప్రేమాంజలి సామాజిక సేవా కేంద్రం అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తుంది. ప్రేమాంజలి లక్ష్యం మహిళలు స్వయం ఉపాధి పొందే విధంగా శిక్షణను ఇవ్వడమే ప్రేమాంజలి లక్ష్యం అని సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ హెలెన్ తెలిపారు. వారి కాళ్ళ పై వారు నిలబడే విధంగా స్వయం ఉపాధి కల్పించడమే తమ ద్యేయమన్నారు. ఆర్థికంగా నిలబడి తమ కుటుంబాలను పోషించుకోవాలని సూచించారు. . ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కుటుంబానికి గొప్ప ఆసరాగా ఉండాలని ప్రేమాంజలి నిర్వాహకులు హెలెన్ అన్నారు.

# పద్మభూషణ్ గుర్రం జాషువా వర్ధంతి



**కృత్తివెన్ను,జూలై 24 (వార్తాప్రభ) :** నవాయుగకవి చక్రవర్తి,విశ్వకవి సామ్రాట్ గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు బుధవారం ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్య ప్రకాష్ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1964 లో ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి లో సభ్యునిగా నియమితులయ్యారు. 1970లో ఆంధ్ర విశ్వ విద్యాలయం కళా ప్రపూర్ణ బిరుదుతో సత్కరించారు అని,1970 లో భారత ప్రభుత్వం చే పద్మ భూషణ్ పురస్కారం అందుకున్నారు అని ఆయన అన్నారు.ఈ కార్య క్రమం లో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కుంచే యెషయా సేవలు ఆదర్శనీయం



**అమలాపురం/ఉప్పలగుప్తం,జూలై 24 (వార్తాప్రభ) :** తోటి వారికి సాయం చేయాలన్న ఆలోచన విధానంతో నడిచిన యెషయా సేవలు ఆదర్శనీయమని జెడ్పిటిసి గెడ్డం సంపద రావు అన్నారు. చల్లపల్లి పంచాయతీ జగ్గరాజు పేటకు చెందిన అమలాపురం నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు తండ్రి యెషయా 10వ వర్ధంతిని ఆ గ్రామంలో బుధవారం యెషయా కుమారుడు రమణారావు కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు.యెషయా చిత్రపటానికి జెడ్పిటిసి సంపదరావు,సర్పంచ్,ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షులు కడిమి చిన్నవరాజు,పెట్టా అప్పారావు సర్పంచ్ లు పెయ్యల రాజ్ కుమార్, జొన్నాడ శ్రీ దుర్గ,మాజీ ఎంపిపి పెయ్యల విష్ణుమూర్తి,ఎంపిటిసి కొంకి ఏడుకొండలు, వైసీపీ మండల కార్యదర్శి పినిపే జయరాజు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రమణారావు అధ్యక్షతన జరిగిన స్మారక సభలో పలువురు మాట్లాడుతూ సేవా స్ఫూర్తి కలిగిన యెషయా అడుగుజాడల్లో ఆయన కుమారుడు రమణారావు నడుస్తూ గుడ్ సీడ్ ఫౌండేషన్ సంస్థను నెలకొల్పి దాని ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరో అభాగ్యులకు సాయం అందించడం అభినందనీయమన్నారు.నివాళులు అర్పించిన వారిలో మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్ వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుమూడి కొండబాబు, నాయకులు మోటూరి సత్యం కాపు,ఊటాల రామాంజనేయులు,సరెళ్ళ రామకృష్ణ, చింతా రామకృష్ణ, పొలమూరి ప్రవీణ్,కోరుకొండ రెడ్డి రత్నం, దేవరపల్లి నరేష్,కుంచే స్వామి,సాధనాల శ్రీను,కుంచే చిన్ని, చప్పిడి దుర్గారావు, నేలపూడి సుగంధ కుమార్,రేవు రాజేష్ పోలినాటి వెంకటేశ్వరరావు జొన్నాడ చిన్ని, బడుగు గణేష్, ముత్తాబత్తుల సంతోష్ గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జూలై 24 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో బుధవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిలలో సప్తమాతృకలైన అమ్మవార్లను పూజించడం భాగమని, అమ్మవారిని పూజించడం ద్వారా చీడపీడలు తొలగి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తారని ప్రజల నమ్మకం అన్నారు. పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై తప్పక ఉంటాయన్నారు. గచ్చిబౌలి డివిజన్ వ్యాప్తంగా పురాతన ఆలయాలను జీర్ణోద్ధరణ చేయడంతోపాటు, నూతన ఆలయాల నిర్మాణాలకు తన సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ జితేందర్, ట్రెజరర్ ప్రభాకర్, జనరల్ సెక్రెటరీ నరసింహులు, జాయింట్ సెక్రెటరీ రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు, శేఖర్, ప్రభాకర్, రమేష్, రంగస్వామి, విష్ణు, సురేష్, శంకర్, చిన్న, నర్సింగ్ రావు, శ్రీకాంత్, మధు, నరసింహా, గోవర్ధన్, బిక్షపతి, మహేష్, శ్రీశైలం, సింధు, వెంకటేష్, రాజు, సత్య, శ్రీకాంత్, రాజేష్, రామకృష్ణ, కుమార్, గిరి, సుమన్, మణికంఠ, స్థానిక నేతలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం



**తొర్రూర్ జూలై 22(వార్తా ప్రభ)** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన పంతం సురేందర్ కు తొలి అక్షరం స్టేట్ బ్యూరో పస్తం సాంబ ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాంబ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక కావడం తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అభినందనీయమన్నారు. సురేందర్ అన్న జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పనిచేసి అందరి మన్ననలు పొందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశార. ఇలాంటి ఇంకెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించా. అనంతరం, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల, శ్రేయస్ కోసం నిరంతరం పని చేస్తూ, సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేసి. జర్నలిస్టులుగా అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి హెల్త్ కార్డులు అక్రిడేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసే విధంగా నిరంతరం జర్నలిస్టుల హక్కుల కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టులకు, సమాజంలో ఎలాంటి అవంతరాలు ఎదురైనా వాటిని పరిష్కరించే దిశలో, సంఘ నాయకులుగా పనిచేస్తానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టు కొండ్లె ఉమేష్ మనోర స్వామి నాల్లం శ్రీనివాస్ ఎండి బషీర్ దిలీప్ శివ ధర్మారపు యాకయ్య మంగళపల్లి నాగరాజు నవీన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే.పుట్టా రమేష్ గౌడ్ కు ఘన నివాళి



**శేరిలింగంపల్లి,జూలై 24 (వార్తాప్రభ):** గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన శేరిలింగంపల్లికి చెందిన పుట్ట రమేష్ గౌడ్ కు టీయూడబ్ల్యుజే రాష్ట్రఅధ్యక్షుడు, తెలంగాణరాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు బుధవారం నివాళులర్పించారు. శేరిలింగంపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్ తండ్రి పుట్ట రమేష్ గౌడ్ ఈ నెల 14వ తేదీన గుండెపోటు తో మృతి చెందిన విషయం తెలిసిందే. శోకసంద్రంలో ఉన్న వినయ్ కుమార్ కుటుంబ సభ్యులను బుధవారం అల్లం నారాయణ, ఆస్కాని మారుతిసాగర్ లు రాష్ట్ర నాయకులు పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లతో కలిసి పరామర్శించారు. శేరిలింగంపల్లిలోని వినయ్ కుమార్ నివాసంలో రమేష్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ వినయ్ కుమార్ తండ్రి రమేష్ గౌడ్ ఆకసి మరణం వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కార్యవర్గసభ్యులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**శేరిలింగంపల్లి,జూలై 24 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో




తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. చందానగర్ మున్సిపల్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో నాయకులతో కార్యకర్తలతో కలసి పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా, ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసులపై స్పెషల్ ఫోకస్!!

■ గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం సదస్సులు నిర్వహించాలి ■ పారదర్శకమైన ఇన్వెస్టిగేషన్ చేయాలి ■ నేరస్తులకు శిక్షపడే విధంగా ఆధారాలు సేకరించాలి ■ శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ ప్రధాన ధ్యేయం ■ ఎం.శ్రీనివాస్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్




**పెద్దపల్లి/రామగుండం: జులై 24 (వార్తాప్రభ ప్రతినిధి)** మిస్సింగ్ కేసులతో పాటు పెండింగులో ఉన్న కేసులపై స్పెషల్ ఫోకస్ పెట్టి త్వరగా క్లియర్ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సిపి. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ....మిస్సింగ్ కేసులు నమోదైనప్పుడు ఆ వ్యక్తి ఫోటోలను అన్ని పోలీస్ స్టేషన్లకు పంపించి



త్వరగా ట్రేస్ చేయాలని సూచించారు. పారదర్శకమైన ఇన్వెస్టిగేషన్ చేయాలి అని తెలిపారు. నేరస్తులకు శిక్షపడే విధంగా ఆధారాలు సేకరించాలి అని అన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం తరచూ అవగాహన సదస్సులు నిర్వహించాలి అని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిత్యం నిర్వహించాలని నిర్ణయించారు. నైట్ పెట్రోలింగ్ పకడ్బందీగా చేపట్టాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ ప్రధాన ధ్యేయం అని అన్నారు. సమీక్ష సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, పలువురు ఏసీపీలు, సిఐలు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# టెక్నాలజీని ప్రపంచ దేశాలకు అందించిన “ఐటీ బాస్ కేటీఆర్”!!

■ సింగపూర్, దుబాయ్ లాంటి బహుళ అంతస్తులు మన హైదరాబాదులో ■ తెలంగాణ కోసం అహర్నిశలు పాటుపడిన డైనమిక్ లీడర్ కేటిఆర్ ■ కేటి రామన్న జన్మదినంన వివిధ సేవా కార్యక్రమాలు ■ కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 24 (వార్తాప్రభ ప్రతినిధి)** టెక్నాలజీని ప్రపంచ దేశాలకు అందించిన “ఐటీ బాస్ కేటీఆర్” అని కొనియాడారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్. ఈ మేరకు బుధవారం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా



వ్యాప్తంగా పదుల సంఖ్యలో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. నిరుపేదలకు అన్నదానం ఘనంగా నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా యాచకులకు దుప్పట్లు, చెద్దర్లు, రెయిన్ కోట్లు, గొడుగులు పంపిణీ చేశారు. వివిధ సేవా కార్యక్రమాలలో ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చందర్ మీడియాతో మాట్లాడుతూ.....సింగపూర్, దుబాయ్ లాంటి బహుళ అంతస్తులు మన హైదరాబాదులో దర్శనమిస్తున్నాయంటే ఆ పూర్తి ఘనత కే.టి.రామన్నదే అని కొనియాడారు. తెలంగాణ కోసం అహర్నిశలు పాటుపడిన డైనమిక్ లీడర్ కేటిఆర్ అని అతన్ని మించే నాయకుడు చరిత్రలో లేరు, పుట్టబోరు అని సగర్వంగా తెలియజేశారు. కేటీ రామన్న జన్మదినం తెలంగాణ రాష్ట్రంలో ఒక పండుగ వలె జరగడం సంతోషకరమైన విషయమని తెలిపారు.

# సుభాష్ నగర్ డివిజన్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి - సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 24 (వార్తాప్రభ)** : సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అందరు కలిసి తమ పాఠశాలలో ఉపాధ్యాయులను లేదా విద్యా వాలంటీర్ లను నియమించేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి విద్యా వాలంటీర్ లను ఏర్పాటు చేసేలా చేస్తానని అన్నారు. తెలంగాణలో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఉపాధ్యాయుల కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇవ్వలేక పోతున్నారని ఆయన అన్నారు. ఈ విద్య సంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజులైనా ఉపాధ్యాయులను నియమించలేక, విద్యా వాలంటీర్స్ లను అందుబాటులోకి ప్రభుత్వం తేలేక పోయిందని అన్నారు. ఇక నైనా ప్రభుత్వం చొరవ చూపి ఉపాధ్యాయులను లేదా విద్యా వాలంటీర్స్ లను భర్తీ చేసేలా చర్యలు తీసుకోలాని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సాయిబాబా నగర్, సూరారం కాలనీ, ఎస్ ఆర్ నాయక్ నగర్, బగత్ సింగ్ నగర్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు స్థానిక డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, యూత్ అధ్యక్షులు జహంగీర్, విజయ్, నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# “ మరోసారి మోసం చేసిన కేంద్రం”



■ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

హైదరాబాద్/ఎల్బీనగర్,జూలై 24 (వార్తప్రభ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తి నిరాశజనకంగా ఉందని, తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణకు రూపాయి నిధులు కూడా కేటాయించకపోవడం పక్షపాత ధోరణికి నిదర్శనమనిమన్నారు. బిజెపికి ఓట్లు మాత్రమే కావాలని, రాష్ట్ర ప్రయోజనాలు ఏమాత్రం పట్టించుకోకుండా మొండిచేయి చూపి మోసం చేశారని ఆరోపించారు. బడ్జెట్‌లో విభజన హామీలను ప్రస్తావించకపోవడం దారుణమని అన్నారు.

# సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం



**వేములవాడ, జూలై 24 (వార్తాప్రభ):** వేములవాడ , జూలై 2 నేటి మనదేశమ్ :సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం ఆని మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్ ఇప్ప పుల్ల అజయ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస చొరవతో వేములవాడ పట్టణం సుభాష్ నగర్ లో అబ్దుల్ రషీద్, మల్లవ్వ లబ్ధిదారులు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవివిధ ఆసుపత్రి లో చికిత్స తీసుకోని సిఎం సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో ప్రభుత్వం ద్వారా కొంత ఆర్థిక సాయం చేయడం ఆనందంగా ఉందన్నారు.. ముఖ్యమంత్రి సహా నిధి మంజూరుకు కృషిచేసిన ఆది శ్రీనివాస్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికర పు రాకేష్ , వస్తాదుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

## హైదరాబాద్

# బీసీలు ఓటర్లుగానే మిగలాలా?!

■ బీసీ డిక్లరేషన్ అమలు చేయకపోతే పోరాటం ఉధృతం
■ కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల్లో ఘోర ఓటమి తప్పదు
■ కందుల సంధ్యారాణి, రామగుండం బిజెపి నాయకురాలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 24 (వార్తాప్రభ ప్రతినిధి)** బీసీలు కేవలం ఓటర్లుగానే మిగలాలా అని ప్రశ్నించారు రామగుండం నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు బుధవారం బీసీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ రామగుండం ఎమ్మార్వోకు విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు సంధ్యారాణి. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ.... బీసీలకు నేతలుగా అవకాశం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ బీసీ డిక్లరేషన్ అమలు చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదు అని హెచ్చరిక చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట బిజెపి నాయకులు ఉన్నారు.

# చరిత్ర సృష్టించిన నిర్మలా సీతారామన్!!

■ వరుసగా ఏడవ సారి బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్షనీయం ■ అన్ని వర్గాలకు సముచిత న్యాయమైన 2024-25 పద్దులు ■ సోమారపు లావణ్య, బిజెపి మహిళా మోర్చా నేత

**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 24 (వార్తాప్రభ ప్రతినిధి)** రికార్డు స్థాయిలో



భారత దేశ చరిత్రలో వరుసగా ఏడవ సారి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్షనీయం అని హర్షం వ్యక్తం చేశారు రామగుండం బిజెపి మహిళా మొర్చా నేత సోమారపు లావణ్య. మంగళవారం పార్లమెంటులో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 25 బడ్జెట్ అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేసేలా ఉన్నదని సంతోషం వ్యక్తం చేశారు లావణ్య. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ జిడిపిని ఇంకా ముందుకు తీసుకువెళ్లే మోడీ ప్రభుత్వం సంకల్పం అమోఘమని అన్నారు.


# బోనాల పండుగకు కార్పొరేటర్ హమీద్ పటేల్ కు ఆహ్వానం



**శేరిలింగంపల్లి,జూలై 24 (వార్తాప్రభ):** బోనాలు పర్వదినాలు సందర్భంగా ఈ నెల 28 వ తారీఖున కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, సిద్దిక్ నగర్ లలో తలపెట్టిన బోనాలు పండుగకు ఆయా దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ని కలసి ఆహ్వానించటం జరిగింది. ఈ సందర్భంగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రతి ఒక్కరికి బోనాలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# “కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు “ కోమ్మిడి ప్రభాకర్ రెడ్డి

**అడ్డగూడూరు: జూలై 14( వార్త ప్రభ)** అడ్డగూడూరు మండల కేంద్రంలో



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శనాల అంజయ్య , పూలపల్లి జనార్దన్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్ నాథ్, శ్రీరాముల అయోధ్య, పొన్నాల వెంకటేశ్వర్లు, నాగులపల్లి దేవగిరి, మాదాను ఆంథోని, గజ్జెల్లి రవి, గూడెపు పరమేష్, తాళ్లపల్లి కృష్ణ, గూడెపు నరేష్, బాలెంల అరవింద్, మందుల కిరణ్, ఇటికాల కుమార్, దాసరి బాలరాజు, ఎల్లంల వీరస్వామి, వద్దే యాదగిరి, పయ్యావుల మహేష్, బాలెంల సోమయ్య, నిర్మల వెంకటేష్, కనకయ్య, సామేలు, చింటు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వైసీపీకి 'ప్రధాన ప్రతిపక్షం'- వస్తే ఏంటి? రాకపోతే ఏంటి?

వైసీపీ అధినేత జగన్‌కు తాజా ఎన్నికల్లో ఘోర అవమానం జరిగిన విషయం తెలిసిందే. 151 స్థానాల నుంచి కేవలం 11 స్థానాలకు ఆ పార్టీ పడిపోయింది. దీంతో ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కలేదు. స్పీకర్‌కు లేఖ రాసినా.. ప్రభుత్వాన్ని కోరినా.. స్పందించ లేదు. దీంతో ఏకంగా సభకు కూడా డుమ్మా కొట్టేశారు. గత నెలలో సభ సమావేశ మైనప్పుడు.. నేరుగా వెళ్లిన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ప్రమాణం చేసి బయటకు వచ్చేశారు. తర్వాత రోజు స్పీకర్ ఎన్నిక ఉంటుందని తెలిసి కూడా.. సభకు వెళ్ల లేదు.%ఇక, తాజాగా ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల్లోనూ.. తొలిరోజు గవర్నర్ ప్రసంగానికి వెళ్లినా.. రాష్ట్రంలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని.. వాటిని అరికట్టడంలో కూటమి సర్కారు విఫలమైందని పేర్కొం టూ.. నినాదాలతో సభను దద్దరిల్లేలా చేసి.. ఆ వెంటనే మళ్లీ బయటకు వచ్చేశారు. మరిసటి రోజు తాడేపల్లిలోనే ఉ న్నా.. సభ వంక కూడా చూడలేదు. నిజానికి రెండో రోజు.. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో జగన్ ఉండి ఉంటే.. మాట్లాడే అవకాశం దక్కి ఉండేది.కానీ, ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లిపోయి.. అక్కడ ధర్నాచేయడం ప్రారంభించారు. ఈలోగా హైకోర్టులో ప్రదాన ప్రతిపక్షం హోదా ఇప్పించాలని కోరుతూ పిటిషన్ వేశారు. దీనిపై కోర్టు విచారణ చేయాల్సి ఉంది. అయితే.. ఇక్కడే కీలకమైన సందేహాలు తెరమీదికి వచ్చాయి. ప్రధాన ప్రతిపక్ష హోదా ఉంటే.. వైసీపీ లాభమేంటి? లేకపోతే నష్టమేంటి? అనేది సందేహాలు.. ప్రధాన ప్రతిపక్ష హోదా ఉన్నా.. స్పీకర్ నిర్ణయం మేరకే.. మాట్లాడేందుకు సభలో వైసీపీకి మైకు లభిస్తుంది తప్ప.. తాము కోరుకున్నట్టుగా అయితే.. మైకు రాదు.గతంలో చంద్రబాబు విషయంలోనూ వైసీపీ ప్రభుత్వం ఇలానే వ్యవహరించింది. సో.. హోదా ఉన్నా.. లేకపోయినా.. కన్‌స్ట్రక్టివ్‌గా మాట్లాడితే.. మైకు లభిస్తుంది. కాబట్టి.. దీనికి హోదాతో పనిలేదు. ఇక, హోదా ఉంటే.. ఒనగూరే ఏకైక ప్రయోజనం.. మంత్రితో సమానమైన జీతం లభిస్తుంది. అదేవిధంగా ప్రొటోకాల్ లభిస్తుంది. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానం లభిస్తుంది. లేదా.. సభా కార్యక్రమాల్లో ప్రాధాన్యం ఉంటుందే తప్ప.. మాట్లాడేందుకు కానీ.. సభలో పైచేయిసాధించేందుకు కానీ.. వైసీపీకి అవకాశం లేదు.

## నవయుగ వైతాళికుడు గుర్రం జాషువా

■ సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్





**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పద్మ విభూషణ గుర్రం జాషువా సామాజిక న్యాయ రుగ్మతలను రూపుమాపడానికి నిరంతరం తన జీవితం యావత్తు కృషి చేశారని తన కవితా శ్కెలితో పండితోత్తములను కూడా మెప్పించిన కవి పండితుడు గుర్రం జాషువా అని దోనెపూడి శంకర్ కొనియాడారు. నేను విశ్వ నరుడను అని వెలిగేత్తి చాటిన సామాజిక విప్లవకారుడు గుర్రం జాషువా. ఆంధ్రదేశంలో ఉర్రూతలూగించిన సత్య హరిశ్చంద్రుడు నాటకంలో అనేక పద్యాలు రాసి ప్రజలను మెప్పించిన గొప్ప వేదాంతి గుర్రం జాషువా. గుర్రం జాషువా 53వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ముందుగా గుఱ్ఱం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దోనేపూడి శంకర్‌తో పాటుగా సిపిఐ సీనియర్ నాయకులు పల్లా సూర్యారావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్.పిచ్చయ్య, ఆర్.యాకోబు, 47వ డివిజన్ కార్యదర్శి ఆర్.మిఖాయేల్, సంఘం అధ్యక్షులు ఆర్.ప్రభుదాస్, వైఎస్ఆర్ సీపీ నాయకుల కూరాకుల నాగ, జగ్గుపిల్లి శ్రీనివాస్, టిపిపి నాయకులు మల్లెపు రాజు, చీర్ల రామస్వామి 47వ డివిజన్ ఇంఛార్జ్ డి.వి.రమణబాబు, సభ్యులు ఐ.రత్న శేఖర్, జి.యేసు, పి.శామ్యూల్, వి.బాబు, ఎస్కె ఇక్బాల్, కె.వెంకటేశ్వరరావు, ఆర్.దావీదు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల గురించి అవగాహన సదస్సు



**పెనుగంచిప్రోలు జులై 24 (వార్తప్రభ)**గ్రామంలోని కెవిఆర్ జెడ్ హెచ్ ఎస్ స్కూల్ నందు సెవెంత్ క్లాస్ టెన్త్ క్లాస్ పిల్లలకు బాల్య వివాహాల గురించి అవగాహన సదస్సు కలెక్టర్ ఆదేశాల మేరకు సూపర్వైజర్ కే ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే నష్టాలు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే నష్టాల గురించి సంబంధించిన చట్టాలను గురించి పిల్లలకు వివరించడమైనది. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య. ఎమ్మార్వో అమ్మాజీ. ఎండిఓ సాయి శ్రీ హర్ష. ఎంఈఓ రవీంద్ర హై స్కూల్ ప్రిన్సిపల్ జలజ. ఎంఎస్కేలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి.-డిఈఈ జనార్ధన్



**అనుమనముద్రంపేట జులై 24 (వార్తాప్రభ)** వినియోగదారులు విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని ఆత్మకూరు ఏపీఎస్పీడీసీఎల్ డిఈఈ జనార్ధన్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రమైన ఏ ఎస్ పేటలోని సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో మండలంలోని సెక్షన్ పరిధిలో ఉన్న విద్యుత్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిఈఈ జనార్ధన్ ఏ డి ఈ సురేష్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లిస్తే అదనపు చార్జీలు ఉండవని సూచించారు. అలాగే గ్రామాల్లో వినియోగదారులకు డిజిటలైజేషన్ పై అవగాహన కల్పించాలని సూచించారు.ఏపీ ఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండల ట్రాన్స్కో ఏ ఈ ఈ నిరంజన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సురక్షితమైన త్రాగునీరు నే ప్రజలకు అందించండి

■ నిరంతరం త్రాగునీటి నమూనాలు సేకరిస్తూ పరీక్షలు నిర్వహించండి

■ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ అధికారులకు ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ తన పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం సర్కిల్ 2, పరిధిలో ఉన్న 58వ డివిజన్లో గల ఇంద్ర నాయక్ నగర్, నందమూరి నగర్, కనకదుర్గ నగర్ వాటర్ ట్యాంక్ పర్యటించి క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా పరిశీలించారు.ప్రజలకు శుద్ధమైన సురక్షితమైన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశంతో విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిరోజు చేస్తున్న నీటి పరీక్షలను మంగళవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రజల ఇంటి వద్ద సేకరించిన నీటి నమూనాలతో రేసిడ్యువల్ క్లోరిన్ పరీక్ష పరిశీలించారు . అదే పరిధిలో గల వాటర్ ట్యాంక్ లో ఉన్న నీటిని కూడా పరిశీలించి ప్రజలకు తాగునీటి సరఫరాలో సురక్షితమైన త్రాగునీటినే సరఫరా చేసేటట్టు నిరంతర పరీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## నగరంలో స్కూల్స్, వేల్ఫర్ హాస్టల్స్, అంగన్ వాడి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

స్పెషల్ ఆఫీసర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ జనరల్ డాక్టర్ ఎ మహేష్ పరిశీలన



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి సృజన గారి ఆదేశాల మేరకు ప్రతి బుధవారం స్పెషల్ ఆఫీసర్లకు కేటాయించిన నియోజకవర్గం లో పర్యటించి అక్కడున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గానికి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ జనరల్ డాక్టర్ ఏ మహేష్ బుధవారం నాడు జోనల్ కమిషనర్ వన్ రమ్య కీర్తన తో కలిసి పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉన్న 225, 226 సచివాలయాలు, శ్రీ వెలగపూడి లక్ష్మణ దత్తు ఎలిమెంటరీ పాఠశాల, బాప్టిస్ట్ పాలెం యు పి హెచ్ సి, కేదరాశ్వర్ పేట లోని అంగన్వాడి కేంద్రాలు, ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్, పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలుత 225, 226 సచివాలయాలు పర్యటించి సచివాలయంలో ఉన్న అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, పరిశీలించారు. సచివాలయం సిబ్బందితో మాట్లాడి డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహణ, త్రాగునీటి పరీక్షలు గురించి కచ్చితంగా చేయాలని తెలిపారు. తదుపరి శ్రీ వెలగపూడి లక్ష్మణ దత్తు ఎలిమెంటరీ స్కూల్ లో పర్యటించి పిల్లలతో మాట్లాడి వారిని గణితంలో ప్రశ్నలు అడిగారు, స్కూల్లో ఉన్న మరుగుదొడ్లను, స్కూల్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. అలాగే కేదారేశ్వరపేట-2, కేదారేశ్వరపేట-3, లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పర్యటించి అక్కడ పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం, దినదిన మెనూ పరిశీలించారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు పర్యటించి జరుగుతున్న ఇమ్యునైజేషన్, ప్రతిరోజు ఎంతమంది ఓపి కీ వస్తున్నారు, వారికి ఎటువంటి ట్రీట్మెంట్ ని ఇస్తున్నారు అని పరిశీలించారు. చివరగా ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులతో మాట్లాడారు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఇచ్చే ఆహారంలో నాణ్యత మరుగుదొడ్లలో పరిశుభ్రత ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. వార్డెన్ రూమ్ లో ఉన్న రిజిస్టర్ లను చూశారు, మూమెంట్ రిజిస్టర్ కచ్చితంగా పాటించాలని, ప్రతి విద్యార్థి ఇన్ అండ్ అవుట్ కచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## పచ్చదనంతో వాయు కాలుష్యం నియంత్రణ

■ అజిత్ సింగ్ నగర్ ఎస్ టి పి లలో మొక్కలు నాటిన అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కె .వి సత్యవతి



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాలుష్య నియంత్రణకు విజయవాడ నగర పాలక సంస్థ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కెవి సత్యవతి బుధవారం ఉదయం అజిత్ సింగ్ నగర్ సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 36 దంపింగ్ స్టేషన్లో, ఏడు ఎస్టిపిలలో, కార్బన్ ఉద్గారాలు తగ్గించి ప్రజలకు వాయువులో ఆక్సిజన్ శాతాన్ని పెంచి కార్బన్ డయాక్సైడ్ శాతాన్ని తగ్గించే దిశగా విజయవాడ నగరపాలక సంస్థ 1000 కి పైగా మొక్కలను నాటుతోందని, మొక్కలను నాటడం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవితాని కల్పించవచ్చని, విజయవాడ నగర పరిధిలో ఉన్న ప్రతి సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లోనే కాకుండా 36 డ్రైనేజీ పంపింగ్ స్టేషన్లో కూడా మొక్కలను నాటుతు , విజయవాడ నగరపాలక సంస్థ వాయు కాలుష్యాన్ని నియంత్రించే విధంగా అడుగులు ముందుకు వేస్తుందని, కాలుష్య రహితమైన సమాజాని కోసం విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ కే వి సత్యవతి తో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ డివిజన్ వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ భారత స్టేషన్ పథకం పై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్

■ వివరణ ఇచ్చిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్




**ఢిల్లీ** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయటానికి కట్టుబడి వున్నాము. నిత్యం ప్రయాణీకులతో రద్దీగా వుండే ఈ స్టేషన్ కోసం రాబోయే 50 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపొందించటం జరిగింది. ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు, అమరావతి రైల్వే స్టేషన్ నిర్మాణం పనులు ఒకేసారి చేసేందుకు ప్రణాళికా రూపకల్పన చేసినట్లు పార్లమెంట్ లో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బదులిచ్చారు. దీనికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ పూర్తి అయినట్లు తెలిపారు.అమరావతిలో పెండింగ్ రైల్వే లైన్ల నిర్మాణం, వాటి నిధుల కేటాయింపు, నిధుల వినియోగం గురించి ఎంపి కేశినేని శివనాథ్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను వివరణ కోరారు. అలాగే అమృత భారత్ స్టేషన్ పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు తెలియజేయాలని అనుబంధ ప్రశ్నగా అడగటం జరిగింది.దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రైల్వే అభివృద్ధి కేంద్రం కట్టుబడి వుందన్నారు. 2009, 2014 మధ్య సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ఏడాదికి సగటు కేటాయింపు 886 కోట్ల రూపాయలు గా వుండేది. గత పదేళ్ల కాలంలో రైల్వే అభివృద్ధి కోసం చాలా నిధులు కేటాయించటం జరిగిందన్నారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్ర రాష్ట్రానికి 8,406 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు వెల్లడించారు. గత పదేళ్ల కాలంలో ఏడాదికి 151 కిలోమీటర్ల చొప్పున రైల్వే ట్రాక్ పనుల నిర్మాణం జరిగినట్లు తెలిపారు. విజయవాడ రైల్వే స్టేషన్ కి అతి సమీపంలో వున్న అమరావతి రాజధానికి కనెక్టివిటీ పెంచేందుకు 56 కిలోమీటర్లతో కొత్త రైలు ట్రాక్ తో పాటు 2000 వేల కోట్ల రూపాయల వ్యయంతో అమరావతి రైల్వే స్టేషన్ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. దీనికి సంధించి నీతి ఆయోగ్ క్లియరెన్స్ వచ్చినట్లు పేర్కొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో 10 వేల క్రియాశీలక సభ్యత్వాలు లక్ష్యం దాటుతాం

■ జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్ ఉద్ఘాటన ■ జనసేన పార్టీ నాయకులు బాడిత శంకర్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వాలు నమోదు



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి )**విజయవాడలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 10 వేల జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు లక్ష్యాన్ని దాటుతామని జనసేన పార్టీ ఆంధ్రా సెంట్రల్ కన్వీనర్ బాడిత శంకర్ తమ ధీమా వ్యక్తంచేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి బడ్జెట్ లో వరాల జల్లు కురిపించిందని, ఎన్డీయే కూటమి రాష్ట్రంలో తిరుగులేని మెజారిటీ తెచ్చుకోవడం దాంతో కేంద్ర ప్రభుత్వం కూడా బడ్జెట్ కేటాయింపులు విషయంలో మన రాష్ట్రానికి అగ్ర తాంబులం అందించడం అభినందనియమని ఇలాంటి తరుణంలో జనసేన క్రియాశీలక సభ్యత్వాల నమోదు కార్యక్రమం కూడా మాంచి వూపందుకొందని శంకర్ అన్నారు. విజయవాడ వన్ టౌన్ వస్త్రలతలోని ముఠా కార్మికులకు మరియు వర్కర్స్ అందరికీ జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాధిత శంకర్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందిఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం మరియు ప్రమాదవశాత్తు ఆసుపత్రి పాలైతే 50 వేల రూపాయల పాలసీ జనసేన పార్టీ నుంచి అందిస్తున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వస్త్రలత అధ్యక్షులు జగన్మోహన్ , ఉపాధ్యక్షులు సాహితీ శ్రీనివాస్ , సెక్రటరీ అనిల్ , మరియు కమిటీ సభ్యులు మద్ది.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో శ్రీ గౌతమ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

■ విజేతలను అభినందించిన స్కూల్ అధినేత ఎన్ సూర్యారావు



**విజయవాడ పశ్చిమ, జులై 24 : (వార్తా ప్రభ ప్రతినిధి )**ఇటీవల చెన్నైలో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీగౌతమ్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థుల అభినందన సభ బుధవారం స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ ఎన్ సూర్యారావు అధ్యక్షత వహించి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈనెల 21వ తేదీన చెన్నైలోని మాన్ఫర్డ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఛాలెంజర్స్ కప్ ఇంటర్నేషనల్ ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని కుంతె మరియు కటాష్ పోటీల్లో బహుమతులను కైవసం చేసుకున్న విద్యార్థులను అభినందించారు. కుంతెలో ఓ. దుర్గా శేషు ద్వితీయ బహుమతి, కటాష్ లో తృతీయ బహుమతి సాధించాడు. అలాగే పి. ఆశ్రితా రత్నశ్రీ, ఐ. యషిత, జి. కావ్య శ్రీ కుంతెలో ద్వితీయ, కటాష్ లో తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. కాగా విద్యార్థుల అభినందన సభలో స్కూల్ డైరెక్టర్ సూర్యారావు వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు జె ఎం. దాస్, ఎండి ఆసిఫ్ భాష, స్కూల్ ప్రిన్సిపల్ పి. తులసి, సునీత కుందన తదితరులతోపాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయవాడ 46వ డివిజన్ లంబాడి పేట లో ఘనంగా బోనలా పండుగ సంబారాలు



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ ముత్యాలమ్మ కనక దుర్గమ్మవర్ల దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో లంబాడిపేట లో బోనాలు పండుగ అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి కి కోలాటాలు తో లంబాడి పేట నుండి ఎస్ ఏ ఎస్ కాలేజీ బ్యాక్ సైడ్ అమ్మవారి కి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెదేపా అధికార ప్రతినిధి,మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా,బీజేపీ నాయకులు అడ్డురి శ్రీరామ్, రాష్ట్ర బిసి నాయకులు గుర్రం కొండ ,కార్పొరేటర్ ఉమ్మడి చంటి , నాగోతి రామారావు , కొబ్బరి కాయ కొట్టి ఈ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో 46వ డివిజన్ అధ్యక్షులు ధీటి ప్రభు దాస్,పార్లమెంట్ కార్యదర్శి ఖాజా , క్లస్టర్ ఇంచార్జ్ లోకేష్, సెక్రటరీ ధనల శ్రీనివాస్,ఎనిగల్ల అమరబాబు, బీజేపీ నాయకులు పైలా సురేష్, బేవార మురళి,భాస్కర్ రావు ,పీతల హరి బాబు ,శ్రీను నాయక్,బుడ్డీ జి.రాజు,సాధిక్, కిషోర్ నాయక్, మధు,ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## గండ్రాయిలో గ్రామదర్శిని

హాజరైన స్పెషల్ ఆఫీసర్ గోపాలరావు

**జగ్గయ్యపేట జులై 24 (వార్తప్రభ)**కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్ మహేశ్వర రావు గండ్రాయి గ్రామానికి బుధవారం జరిగే గ్రామదర్శిని కార్యక్రమమం లోభాగంగా హాజరైనారు.జడ్పీహెచ్ఎస్ గండ్రాయి



పాఠశాల, ప్రైమరీ పాఠశాల, అంగన్వాడి సెంటర్లు, పరిషత్ హెల్త్ సెంటర్లు పరిశీలిచారు. అనంతరం ఎంపీపీస్ గండ్రాయి పాఠశాలలో జరిగే స్పోర్ట్స్ డే కార్యక్రమాల్ని వీక్షించారు.పాఠశాలలోనీ విద్యార్థుల తో కాసేపు ఆటలాడారు. మధ్యాహ్న భోజనం పథకం చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ రమేష్ ,తహసిల్దార్ శేషు, గండ్రాయి గ్రామ స్పెషలాఫీసర్ మండల విద్యా శాఖాధికారి ఎల్ చిట్టిబాబు , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేలవల్లి రమేష్, తదితరులు పాల్గొ న్నారు

# డీ ఎం ఎఫ్ టీ నిధులతో చేపట్టిన పనులను పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం జిల్లా ఖనిజ ఫౌండేషన్స్ ట్రస్ట్ (డీ ఎం ఎఫ్ టీ) నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా ఖనిజ ఫౌండేషన్స్ ట్రస్ట్ నిధుల వినియోగంపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డీ ఎం ఎఫ్ టీ నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, అందుకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు ఇంకా మొదలుకాని పనులకు టెండర్ ప్రక్రియ మొదలు పెట్టి పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు ఏ ఏ పనులు పూర్తయ్యాయి, టెండర్లు పిలిచి పెండింగ్ లో ఉన్న పనుల వివరాలు, టెండర్లు పిలవాల్సిన పనులు, బిల్లుల చెల్లింపు తదితర వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో శాఖల వారీగా రిపోర్టును సమర్పించాలన్నారు. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే రూపొందించి ఆలస్యం చేయకుండా సకాలంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ విజయ కుమారి, ఇరిగేషన్ డ్రైనేజ్ ఈఈ విజయలక్ష్మి, ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావు, భూగర్భ గనుల శాఖ సూపరింటెండెంట్ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై ఘాట్ రోడ్డులో భద్రతా చర్యల పనులు లాంఛనంగా ప్రారంభం



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై బుధవారంకొండ భద్రతా చర్యలలో భాగముగా ఇంజినీరింగ్ నిపుణుల సలహాలు, సూచనల మేరకు పనులు నిర్వహించుటకు దేవస్థానం వారు టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా అధికారుల అనుమతులు పొంది, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు సమక్షంలో సదరు పనులు ప్రారంభించారు. ఇందులో భాగముగా బుధవారం ఆలయ వైదిక సిబ్బందిచే కొండ క్రింద(దుర్గ ఘాట్ ఎదురుగా) మరియు ఘాట్ రోడ్డు నందు పనులు ప్రారంభించుటకు గణపతికి మరియు అమ్మవారికి పూజలు శాస్త్రోక్తముగా నిర్వహించి, కొండ రక్షణా చర్యలు చేపట్టుటకు పనులు ప్రారభించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పూజకు నిర్వహించి, టెంకాయ కొట్టి పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తో పాటుగా ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ లు కె వి ఎస్ కోటేశ్వరరావు, లింగం రమ , డీఈఈ లు,ఇంజినీరింగ్ సిబ్బంది, ఆలయ వైదిక సిబ్బంది, కాంట్రాక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదమరిస్తే.. ఇక అంతే ...భయాందోళన కలిగిస్తున్న మ్యాన్ హోల్ కి మోక్షం

■ సమస్యని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకు వచ్చిన స్థానికులు... ■ ఎమ్మెల్యే ఆదేశాలతోఆర్ ఆర్ అప్పారావు వీధిలో..మ్యాన్ హోల్స్ పై గ్రిల్స్ వేసిన కార్పొరేషన్ సిబ్బంది

**విజయవాడ పశ్చిమ, జులై 24.(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆదమరచి అడుగు వేస్తే చాలు ఇక డ్రైనేజీ లోపలికి వెళ్లిపోవడమే. ఇలాంటి ఇబ్బందులు స్థానికులు ఇప్పటి వరకు ఎదుర్కొన్నారు.



గత కొన్ని రోజులుగా ఆర్.ఆర్ అప్పారావు వీధిలో అమ్మ హోటల్ పక్కన పోలీస్ వసతి గృహాల వెనక ప్రాంతంలో ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న మ్యాన్ హోల్స్ పై గ్రిల్స్ లేకపోవడంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు అటుగా వెళ్లాలంటేనే భయపడి పోతున్నారని తమ ఆవేదనను స్థానికులు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకువచ్చారు. అసలు మ్యాన్ హోల్స్ పై ఎందుకని శ్రద్ధ చూపించడం లేదని, ప్రజలకు ఏమైతే తమకు ఎందుకులే అని భావిస్తున్నారా.. ప్రజా సమస్యలపై తక్షణమే బాధ్యతతో వ్యవహరించవలసింది..ఏ , ఏ ప్రాంతాల్లో మ్యాన్ హోల్స్ పై గ్రిల్స్ లేకుండా ఉన్నాయో వాటిని వెంటనే పరిశీలించి సంబంధిత మ్యాన్ హోల్స్ పై గ్రిల్స్ వేసే బాధ్యత అధికారులు చేపట్టాలని కార్పొరేషన్ అధికారులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి తగు ఆదేశాలు ఇచ్చారు.సుజనా చౌదరి ఆదేశాలతో ఆర్ఆర్ అప్పారావు వీధిలోని మ్యాన్ హోల్ పై వెంటనే గ్రిల్స్ వేసే పనులు కార్పొరేషన్ సిబ్బంది చేపట్టారు. తమ సమస్యను పరిష్కరించిన సుజనా చౌదరికి స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుంటుపల్లిలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం, జూలై 24 (వార్తా ప్రభ ప్రతినిధి)**:– గుంటుపల్లి జడ్పీ హైస్కూల్ లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు బాల్యవివాహాల నిరోధక చట్టం – 2006పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి.ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువు, ఉద్యోగం, సంపాదన, స్వావలంబన ద్వారా మెరుగైన జీవితం గడపవచ్చన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. టీనేజీ వయసులో ఆకర్షణలకు గురికావద్దని, అవి తాత్కాలికమైనవని, జీవితాన్ని క్షేమమయం చేసే నిర్ణయాలు మాత్రమే తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పచ్చదనంతో వాయు కాలుష్యం నియంత్రణ సరే...చెట్లు నరుకుడుపై నియంత్రణ ఏదీ

■ ఒకవైపు మొక్కలు నాటండీ.... మరోవైపు ఏపుగా పెరిగిన చెట్లను నరకండి
■ రోడ్డు పక్కన ఉన్న చెట్లు నరుకుడే నరుకుడు
■ మోడుబారుతున్న పెద్ద పెద్ద వృక్షాలు పచ్చదనం కాపాడే మార్గమే లేదా

**(యేమినేని వెంకట రమణ)**



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో ఓపక్కన మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పచ్చదనంతో వాయు కాలుష్యం నివారణ అంటూ మొక్కలు నాటుతుంటే ఇదే విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పెద్ద పెద్ద చెట్లను నిర్లక్ష్యంగా, నిర్దాక్షిన్యంగా నరుకుతూ మోడులు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్లు ఖర్చు చేసి నాటుతున్న మొక్కలు ఆ తరువాత ఏమవుతున్నాయనే అరా లేదు. పచ్చదనం పరిశుభ్రంత,నీరూ మీరూ ఇలా పేరులు ఏమైనా గానీ కోట్లాది రూపాయలు వెచ్చించి చేపడుతున్న మొక్కలు నాటే కార్యక్రమాలను పేపర్లలో వార్తలు గా రాయించు కొన్నాక ఇక మొక్కలు సంరక్షణ గాలికి వదిలేసి కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం చేస్తున్నారు. భూగోళం పై కాలుష్యం ఎక్కువవుతుందని నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రపంచ దేశాలు వెలుగెత్తి చాటుతున్నాయి. వాయు కాలుష్యం నియంత్రణ కోసం సహజ వనరులైన చెట్లను పెంచాలని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఓ పెద్ద చెట్టు ఒక ఏడాది కాలంలో సుమారు 20 నుండి 25 కిలోల వాయు కాలుష్యాన్ని నియంత్రణ చేస్తోందని పర్యావరణ పరిరక్షణ అధ్యయనాలు చెబుతున్నాయి. మన రాష్ట్రంలో అడవుల్లో చెట్లు నరికివేత, ఎక్కువ గా ఉంది చెట్లను ఎవరైనా నరికేస్తే దానికి బలమైన కారణం చూపించాలనే నిబంధనలు పెట్టాలి. అస్సలు ఉద్యమంలా చేపడుతున్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏ ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవడంలేదనే చెప్పాలి. ఇక్కడో ముఖ్యమైన విషయం చెప్పాలి.రాష్ట్రంలో గాని నగరాల్లో, మున్సిపాలిటీ, మండలం, పంచాయతీ, పరుదుల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కలు అస్సలు ఎందుకు పనికొస్తాయో.. ఎవ్వరూ ఆలోచించడంలేదు. ఔషధ గుణాలు వున్న మొక్కలు ఎవ్వరూ నాటడంలేదు. చింత,నేరేడు, వెలగ, మామిడి, చీమ చింత, బాదం, తుమ్మ, ఇలాంటి ఎన్నోరకాల చెట్లు ఉన్నాగానీ ఎవ్వరూ వాటిని నటడంలేదు. అస్సలు విజయవాడలో ఐతే రోడ్ల పక్కన ఉన్న చెట్లను బిల్డింగ్ నిర్మాణం కోసమో...విద్యుత్తు తీగలకు అడ్డు వస్తున్నాయనో అడ్డగోలుగా నరికేస్తున్నారు.కాలుష్య నియంత్రణకు విజయవాడ నగర పాలక సంస్థ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కెవి సత్యవతి బుధవారం ఉదయం అజిత్ సింగ్ నగర్ సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 36 డంపింగ్ స్టేషన్లో, ఏడు ఎస్టిపిలలో, కార్బన్ ఉద్గాతాలు తగ్గించి ప్రజలకు వాయువులో ఆక్సిజన్ శాతాన్ని పెంచి కార్బన్ డయాక్సైడ్ శాతాన్ని తగ్గించే దిశగా విజయవాడ నగరపాలక సంస్థ 1000 కి పైగా మొక్కలను నాటుతోందని, మొక్కలను నాటడం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవితాని కల్పించవచ్చని, విజయవాడ నగర పరిధిలో ఉన్న ప్రతి సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లోనే కాకుండా 36 డ్రైనేజీ పంపింగ్ స్టేషన్లో కూడా మొక్కలను నాటుతు , విజయవాడ నగరపాలక సంస్థ వాయు కాలుష్యాన్ని నియంత్రించే విధంగా అడుగులు ముందుకు వేస్తుందని, కాలుష్య రహితమైన సమాజాని కోసం విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. ఇదొకోణం అలాగే మరోపక్క కబేలా రోడ్డు పక్కన చెట్లను బుధవారం నారికేశారు. అస్సలు నగరంలో మొక్కలు నరకడాన్ని పూర్తిగా నిషేధించాలని వృక్ష ప్రేమికులు పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అవగాహనతోనే ర్యాగింగ్ పెనుభూతాన్ని నివారించవచ్చు




**జగ్గయ్యపేట జులై 24 (వార్తప్రభ)**పట్టణం లో జేఆర్సి– విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో జరిగిన ర్యాగింగ్ నివారణ అవగాహన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కే శ్రావణి. మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం శోభారాణి పాల్గొని ప్రసంగించారు. కళాశాలలో జూనియర్ విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు చేసే వికృత చేష్టలనే ర్యాగింగ్ అంటారు అని విలువైన జీవితాలను ర్యాగింగ్ కి బలికాకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని న్యాయమూర్తులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థుల భవిష్యత్తు అర్ధాంతరంగా ముగుస్తుందని, ర్యాగింగ్ పట్ల చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని ర్యాగింగ్ చట్టాలను గురించి వారు వివరించారు.నేటి యువత విపరీత పెడ ధోరణలను అలవర్చుకోకుండా ,ర్యాగింగ్ జరగకుండా ఉండటం కోసం ముందస్తుగానే అవగాహన సదస్సులను ఈ విధంగా ఏర్పాటు చేయడం వలన , విద్యార్థుల యొక్క విలువైన జీవితాలను కాపాడిన వాళ్ళమవుతామని అన్నారు.కావున ర్యాగింగ్ జరగక ముందే ప్రతి కళాశాలలో ఇటువంటి అవగాహన సదస్సు నిర్వహించడం ముఖ్యమని ఈ సందర్భంగా న్యాయమూర్తులు తెలిపారు.నేటి విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ కూడా చాలా అవసరమని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గత నెలలో కృష్ణా యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ రెండవ ,నాలుగవ సెమిస్టర్ లలో టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులకు న్యాయమూర్తుల చేత ప్రోత్సాహక మెమొంటోలను బహుకరించడం జరిగింది .ఈ సదస్సులో జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాక. సుందర్ రావు ఏజీపీ టి లక్ష్మీనరసింహారావు, కళాశాల ప్రతినిధులు రంగాపురం నరసింహారావు , పెనుగొండ వెంకటరాజీవ్ ,కొల్లా నాగ రమేష్ , శ్రీ జల్లా తిరుపతిరావు , వి వి ఎల్ నారాయణరావు, న్యాయవాదులు గోపినాథ్ , మెట్టెల ఆంజనేయులు ,దాసరి నాగేశ్వరరావు,దేశింగ్ రాజు ,కృష్ణ ,విజయకుమారి ,మనోహర్,కోర్టు సిబ్బంది , పోలీసు వారు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన పాపాలకి సరైన శిక్ష పడాలి


■ శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ ని వేడుకొన్న మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న
■ శ్రీ కాళీకాదేవి, చంద్రబాబు ఫ్లెక్స్ లతో బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో ఊరేగింపు



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బుద్దా అప్పారావు నిలయం నుంచి బుధవారం ఉదయం దుర్గగుడి వరకు వెంకన్న పాదయాత్ర నిర్వహించారు. టోల్ గేట్ వద్ద ఉన్న దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. జగన్ చేసిన అవినీతి, అక్రమాలు పై విచారణ జరిపించి శిక్షించేలా చూడాలని కోరుకున్న బుద్దా వెంకన్న అమ్మవారిని వేడుకొన్నారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న. విలేకరులతో మాట్లాడుతూ జగన్ కొత్త కొత్త డ్రామాలు ఆడుతున్నాడు.అ అబద్ధం, ఆ అవినీతి... అంటే జగన్ కు బాగా ఇష్టం అని సెటైర్లు వేశారు.ఇప్పుడు అబద్దాలు తో డిల్లీలో మాయ ధర్నా చేస్తున్నాడని ఆరోపించారు. పెన్షన్ విషయంలో ప్రజలను జగన్ మోసం చేశాడని చంద్రబాబు చెప్పిన విధంగా పెన్షన్ నాలుగు వేలు చేశారనిచంద్రబాబు పాలనలో ఇప్పుడు ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని బుద్దా అన్నారు. తండ్రి అధికారం అడ్డం పెట్టుకుని జగన్ దోచుకున్నాడని 2004, 2009 లో జగబ్ ఎన్నికల అఫిడవిట్ ను పరిశీలించాలని నేడు84 కోట్లు అడ్వాన్స్ ట్యాక్స్ కట్టే పరిస్థితి ఎలా వచ్చిందని బుద్దా ప్రశ్నించారు. 42 వేలకొట్లు ఈడి అప్పట్లో జప్తు చేసింది. ఈ ఐదేళ్లల్లో మద్యం, మైనింగ్, ఇసుక మాఫీయా లతో కోట్లు దోచాడు. గత అవినీతి పై జగన్ జైలుకు వెళ్లాడు. ఈఐదేళ్లల్లో ఎంత అవినీతి జరిగిందో విచారణ చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు. ఆ దుర్గమ్మ వద్దకయ ఊరేగింపుగా వచ్చి ఆ తల్లిని జగన్ అవినీతి, అక్రమాల పై విచారణ చేసి చర్యలు తీసుకునెలా చూడాలని వేడుకున్నామని ఆయన వెల్లడించారు. చంద్రబాబు వచ్చాక ప్రజలు చాలా భరోసాతో జీవిస్తున్నారన్నారు. జగన్ పాలనలో ప్రజలు భయంతో బతికారనిమొన్న రషీద్ హత్య కూడా ఇద్దరు వైసిపి కార్యకర్త ల మధ్య గొడవరాజకీయ హత్య గా జగన్ ప్రచారం చేస్తున్నానిఢిల్లీ వెళ్లి హడావుడి చేసినా నీ మోసాలను ఎవరూ నమ్మరని ఎద్దేవా చేశారు. చంద్రబాబు రాష్ట్రం లోప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మా వారిని కూడా లా అండ్ ఆర్డర్ కు విఘాతం కల్గించ వద్దని చెప్పిన నాయకుడు చంద్రబాబన్నారు. జగన్మోహన్ రెడ్డి బెయిల్ రద్దు చేసి జైలుకు పంపాలనిజగన్ అవినీతి పై రాష్ట్రపతి, ప్రధాని, సిబిఐ కి ఫిర్యాదు చేస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి పై వెంటనే విచారణ చేసి జగన్ పై తగినచర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.



# గ్రంథాలయ స్ఫూర్తి ప్రదాత అయ్యంకి వెంకట రమణయ్య- కోన వెంకటేశ్వరమ్మ!!!



**మచిలీపట్నం జూలై14( వార్త ప్రభ)** మచిలీపట్నం అఖిల భారత గ్రంథాలయ సంఘం ఏర్పాటు చేసి భారతదేశంలో బాలబాలికలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన వ్యక్తి అయ్యంకి వెంకట రమణయ్య అని ఈడేపల్లి గ్రంథాలయ శాఖ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ అన్నారు. బుధవారం వెంకటరమణయ్య 134వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడేపల్లి శాఖ గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, 1890 జూలై 24వ తేదీనజన్మించిన ఆయన కృష్ణాజిల్లా దివి తాలూకా అయ్యంకి గ్రామవాసి అని, అమ్మమ్మ గారి ఊరైన రాజమండ్రిలో బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసానికి ప్రభావితులై చదువుకు స్వస్తి చెప్పి బాల భటుల సంఘం ఏర్పాటు చేసి విద్యార్థులచే సేవా కార్యక్రమాలు చేయించిన వ్యక్తి అన్నారు. అంటరానితనాన్ని రూపుమాపే క్రమంలో దళితులను గ్రంథాలయ ప్రవేశం చేయించిన తొలి సంఘసంస్కర్త అయ్యంకి వెంకటరమణయ్య అని, స్వతంత్ర ఉద్యమ సమయంలో వీర్ సావర్కర్ రాసిన పుస్తకాలను రహస్యంగా ముద్రించి పంపిణీ చేసి ప్రజలను చైతన్యపరచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకురాలు బి డి సి నిర్వాహకురాలు నాగ సుభాషిని, కె.వి.ఆర్ పార్క్ గ్రంథాలయ నిర్వాహకుడు శీరం నాగ వెంకట ప్రసాద్, స్రవంతి, గ్రంధాయ పాఠకులు పాల్గొన్నారు.

# రాజధాని నిర్మాణానికి ఎలాంటి విఘ్నాలు రాకుండా రక్షించాలి

■ విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ■ లేబర్ కాలనీ మైదానంలో దూండీ గణేష్ విగ్రహ ఏర్పాటు భూమి పూజలో పాల్గొన్న ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన అమరావతి రాజధాని నిర్మాణానికి



ఈసారి ఎలాంటి విఘ్నాలు రాకుండా వినాయకుడు రక్షించాలని , రాజధాని నిర్మాణం పై, ప్రజలందరిపై ఆ మహా గణపతి ఆశీస్సులు వుండాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మీ విఘ్నేశ్వరుడు ని కోరుకున్నారు. దూండి గణేష సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు బుధవారం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో కేశినేని జానకీ లక్ష్మీ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విద్యాధరపురం లేబర్ కాలనీ మైదానంలో 72 అడుగుల ఎత్తుగల దూండీ గణేష్ విగ్రహ ఏర్పాటు జరగనుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, దూండి గణేష్ సేవా సమితి నిర్వహకుడు దూండీ రాకేష్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి పాల్గొన్నారు. తెలుగు మహిళ నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి భారీ హాజరయ్యారు. ఈ సందర్బంగా కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ 72 అడుగుల గణేష్ విగ్రహం శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొనటం సంతోషం గా వుందన్నారు. వినాయకచవితి కి అందరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షించాలన్నారు. గత ప్రభుత్వంలో వినాయకచవితి వేడుకలు నిర్వహించుకోవటానికి లేకుండా ఆంక్షలు విధించారని,.. ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ పార్లమెంట్ సమావేశాలకు ఢిల్లీ వెళ్లటంతో తాను ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. ఆ తర్వాత రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు, దూండి గణేష్ సేవా సమితి నిర్వాహకుడు దూండి రాకేష్ మాట్లాడుతూ 72 అడుగుల గణేష్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆ పూజా కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న తహాశీల్దారు రవికుమార్ కు ఘన సన్మానం

**అనుమసముద్రం పేట జులై 24 (వార్తాప్రభ)** ఏ ఎస్ పేట మండల తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ



బదిలీపై వెళ్తున్న కె రవికుమార్ ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా బాపట్ల నుంచి ఏ ఎస్ పేటకు బదిలీపై వచ్చారు. ఈ మేరకు ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అధికారులను తిరిగి సొంత జిల్లాలకు పంపిస్తూ ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు బదిలీపై వెళ్తున్న తాసిల్దార్ కే రవికుమార్ ను కార్యాలయ సిబ్బంది శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎన్నికల సమయంలో సహకరించిన ఏఎస్ పేట మండలంలోని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు వీఆర్వోలు మీ రావాలి రాఘవులు కార్యాలయ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరికలే గుర్రాలైతే!!



మితిమీరిన కోరికలు
దుఃఖానికి హేతువులు
అదుపు చేసుకుంటేనే
తృప్తినొందునోయ్!మనసులు
గుర్రాలుగా మారితే
గుండెల్లో చేరితే
మనశ్శాంతి పోగొట్టును
నైరాశ్యం రాజేయును
పిచ్చి పిచ్చి కోరికలు
గొంతెమ్మ కోరికలు
కణకణలాడు నిప్పులై
తగలబెట్టు జీవితాలు
తృప్తి లేనివి కోరికలు
బ్రతుకును చేయు చీలికలు
వాటి వెంట పరుగిడితే
తుదకు మిగులు పేలికలు

**-గద్వాల సోమన్న**
9966414580

# నేతాజీ నగర్ దోమల నివారణకు చర్యలు

## జిహెచ్ఎంసి సిబ్బంది ద్వారా మందుల పిచికారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్న కాలని అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్, జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీలో అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్ మాట్లాడుతూ వర్షాకాలం వల్ల అక్కడక్కడ చెత్తాచెదారం పేరుకుపోయి మురుగు నీరు వల్ల దోమలు చాలా విజృంభిస్తున్నాయి. కాలనీలో అనేక విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ సమయంలో కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ కాలని అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్ కోరారు. పరిసరాలు శుభ్రం ఉంచుకోవాలనీ, మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలనీ, చెత్త చెదారం వీధుల్లో వేయకుండా జిహెచ్ఎంసి బండికే వేసి, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలనీ ప్రజలను కోరారు. సిబ్బంది ద్వారా దోమల నివారణకు చర్యలు చేపట్టిన నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, మరియు అసోసియేషన్ సభ్యులు అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరు కూడా పరిసరాలు ఉంచుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోజిహెచ్ఎంసి సిబ్బంది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్ఓ మోహన్ బాబు కు సన్మానం



**జి.కొండూరు జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ఎన్టీఆర్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జి.కొండూరు మండల ప్రత్యేక అధికారి జి.మోహన్ బాబు ను రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం సన్మానించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు విచ్చేసిన మోహన్ బాబు ను జి.కొండూరు మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిపూడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఐ.ఎస్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో సంఘనాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రంగనాయకులు, శ్రీను, నిరంజని దేవి, వెంకటేశ్వరరావు, యాకోబు తదితర సంఘనాయకులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలకు పాల్పడటం చట్టరీత్యా నేరం -ఎంపీడీవో శ్రీనివాస్

## మైలవరం జెడ్పీ బాలికల పాఠశాలలో బాల్యవివాహాల పై అవగాహన సదస్సు



**మైలవరం జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి):**బాల్యవివాహాలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని స్థానిక ఎంపీడీవో పి.శ్రీనివాస్ అన్నారు. మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో బుధవారం ఐసిడిఎస్, మైలవరం ప్రాజెక్టు పరిధిలో ని మైలవరం మండలో వివిధ సెక్టార్ల సూపర్వైజర్ల ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిసీ తెలియని వయసులో లోకం పోకడే తెలియని లేలేత వయసులో మూడు ముళ్ల బంధంలో బాలికలు చిక్కుకొని అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు, అవగాహన లోపం, ఇంట్లో ఆడపిల్లలను వదిలించుకోవాలనే దృక్పథంతో బాల్యవివాహాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్ట ప్రకారం 18 ఏళ్లు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేస్తే ఇరువురి కుటుంబాల పెద్దలకు కఠిక శిక్షలు అమలు కావడంతో పాటు భారీగా జరిమానాలు విధించవచ్చునని చట్టాలు చెబుతున్నాయని తెలిపారు. సూపర్వైజర్ గౌసియా బేగం మాట్లాడు తూ బాల్యవివాహాలు,నివారణ,బాల్య వివాహ నిషేధ చట్టం-2006 గురించి విద్యార్థినులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.లక్ష్మి మాట్లాడుతూ బాల్యవివాహం అనగా వధూవరులలో ఏ ఒక్కరైనా నిర్దేశించిన వయసు కంటే తక్కువ వయసు కలిగి ఉంటే దాన్ని బాల్య వివాహం అంటారని తెలియజేశారు. అనంతరం బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్ అండ్ ఆర్ డి పద్మావతి, గ్రామపంచాయతీ ఈవో రఫీ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎ.శ్రీలక్ష్మి, ఎంఎస్ కె వరలక్ష్మీ, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సి సి కెమెరాల పుటేజ్ ఆధారంగా అంతర్ జిల్లాల దొంగ అరెస్ట్

- రూ.10.36లక్షల విలువైన బంగారం, రూ.1.67 లక్షల నగదు స్వాధీనం
- ఒక సెల్ ఫోన్, కెమెరా కూడా స్వాధీనం
- కొత్తపేట పోలీసు స్టేషన్ సిబ్బంది ని అభినందించిన వెస్ట్ జోన్ ఏ సి పి మురళి కృష్ణా రెడ్డి



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్ జిల్లా దొంగను సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సి సి పుటేజ్ ఆధారంగా కొత్తపేట పోలీసులు అరెస్టు చేసి రికార్డు స్థాయిలో దొంగ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన వివరాలు ను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పదేళ్లుగా చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లాల దొంగను విజయవాడ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు పశ్చిమ జోన్ ఏసీపీ మురళీకృష్ణారెడ్డి తెలిపారు. విజయవాడ వెస్ట్ జోన్ పరిధిలోని కొత్తపేట(టూ టౌన్) పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన రాత్రి టూ టౌన్ స్టేషన్ పరిధిలో అంబాపురంలోని ఓ ఇంట్లో చోరీ జరిగిందని చెప్పారు. బాధితుని ఫిర్యాదు మేరకు సీఐ టి.గణేష్ నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారని తెలిపారు. చోరీ జరిగిన ఇంటికి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి ఓ పాత నేరస్తుడిపై నిఘ పెట్టారని అన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం చిట్టినగర్ సమీపంలోని ఎర్రకట్ట వద్ద వాంబేకాలనీకి చెందిన పాత నేరస్తుడు ములకల నిరంజన్ అలియాస్ చందు (32)ను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, చోరీ చేసినట్లు అంగీకరించాడని వివరించారు. అతని వద్ద నుంచి టూ టౌన్, అజిత్ సింగ్ నగర్ , నున్న రూరల్, ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడిన కేసులకు సంబంధించి రూ.10,36,000 విలువైన 148 గ్రాముల బంగారం, రూ.42,910 విలువైన 613 గ్రాముల వెండి, రూ.1,27,500 నగదు, ఒక సెల్ ఫోన్, కెమెరా కలిపి మొత్తం రూ.12,46,410 విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితుడు ఫంక్షన్లకు వంట చేసేందుకు వెళుతుంటాడని, పేకాట వంటి జూదాలతోపాటు ఇతర దురలవాట్లకు బానిసగా మారి సులభంగా డబ్బులు సంపాదించాలని పదేళ్లుగా చోరీలకు పాల్పడుతున్నాడని చెప్పారు. ముందుగా రెక్కీ నిర్వహించి తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నాడని తెలిపారు. విజయవాడ, ఏలూరు పరిసర ప్రాంతాల్లో 60కి పైగా దొంగతనాలు చేశాడని చెప్పారు. నిందితుడిని చాకచక్యంగా అరెస్టు చేసిన సీఐ గణేష్, డీఎస్ఐ రాజా నరేంద్రలను ఏసీపీ అభినందించారు.

# బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి

## - కొండపల్లి మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్



**ఇబ్రహీంపట్నం, జూలై 24 (వార్తా ప్రభ ప్రతినిధి):**– బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని కొండపల్లి మున్సిపల్ కమిషనర్ వై.శంకర్ నాయక్ అన్నారు. కొండపల్లి పట్టణ పరిధిలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో బాల్య వివాహాల నిరోధక చట్టం – 2006పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ చట్ట ప్రకారం వివాహ వయస్సు యువతులకు18 ఏళ్లు, యువకులకు 21 ఏళ్లు నిండాలని నిర్ణయించినట్లు చెప్పారు. బాల్యవివాహాలు జరిగితే విధించే చట్టపరమైన శిక్షలను వివరించారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే 112, 100 నెంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. తల్లిదండ్రులు ఎవరైనా తమ పిల్లలను చదివించలేకపోతే ఉన్నత చదువులకు ఐసీడీఎస్ ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని చెప్పారు. తద్వారా బాల్యవివాహాలను నిరోధించవచ్చన్నారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో కె.పుష్పలత, డీసీపీవో దుర్గాప్రసాద్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జి.రమాదేవి, అంగన్ వాడీ కార్యకర్త పి.శ్రీదేవి, సహాయకులు ప్రియదర్శిని, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో అధికారులు ఆలోచించాలి

- మూగ జీవాల సేవ సంస్థపై కక్ష సాధింపు తగదు
- వి కేర్ ఫర్ యు జంతు సేవా సంస్థ సుబ్రహ్మణ్యం



**ఇబ్రహీంపట్నం జూలై 24(వార్తా ప్రభ ప్రతినిధి):**–జూపూడి గ్రామంలో 23 సంవత్సరాలుగా మూగజీవాల కుక్కలకు వి కేర్ ఫర్ యు సేవా సంస్థలు స్థాపించి సేవ చేస్తున్న తమపై పంచాయతీ అధికారులు కక్షపూరితంగా వ్యవహరించడం తగదని, మానవతా దృక్పథంతో ఆలోచించి మూగజీవాల ఆశ్రయాన్ని కూల్చొద్దని విజ్ఞప్తి చేశారు సేవ సంస్థ నిర్వాహకులు సుబ్రమణ్యం. సేవా సంస్థ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత నిధులతో,సొంత స్థలంలో మూగజీవాల కోసం సేవ సంస్థను స్థాపించి 23 సంవత్సరాలుగా సేవ అందిస్తున్నామని, ఇంటి ఆవరణలో మూగ జీవాలు ఎండ వాన వచ్చినప్పుడు ఆశ్రయం కోసం ఏర్పాటుచేసిన షెడ్డును తొలగించాలని అధికారులు తను లేనప్పుడు ఇంట్లో నోటీసు అంటించి వెళ్లడం సమంజసం కాదని అన్నారు. గతంలో తాను గ్రామంలో ఉన్న పారిశుధ్యం గురించి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారని స్థానికంగా ఉన్న కొందరు అధికారులతో కక్షపూరితంగా వ్యవహరించే విధంగా ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి గారు స్వతంత్ర సమరయోధులు అయినందువల్ల నాడు గాంధీ విగ్రహాన్ని అప్పటి మంత్రి వడ్డే శోభనదీశ్వరావు, ఎంపి గద్దె రామాన్రావ్ ఆవిష్కరించారని, దానిని కూల్చడం సరికాదు అన్నారు. గొల్లపూడి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో గ్రామంలో సమస్యలు, ఆక్రమంలో ఉండగా సేవా సంస్థ విషయంలో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించడం సమంజసం కాదని అన్నారు. మూగ జీవాలకు సేవ చేస్తున్న వారిపై మానవతా దృక్పథంతో ఆలోచించి సహాయం చేయాలి, ప్రభుత్వం చేయాల్సిన బాధ్యత చేస్తున్న వారిని అభినందించాలి గాని అడ్డుకోవడం తగదని అన్నారు. వెంటనే నోటీసులు ఉపసంహరించుకోవాలని అధికారులను కోరారు.

# శ్రీసిటీని సందర్శించిన చిన్మయ మిషన్ ఆధ్యాత్మిక గురువులు

## - చిన్మయ విద్యాలయ విస్తరణకు శ్రీసిటీ ఎండీ విజ్ఞప్తి



**శ్రీసిటీ: జూలై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీసిటీ చిన్మయ సీబీఎస్ఈ పాఠశాలను విస్తరించి, మరింత ఉత్తమ ప్రమాణాల విద్యను అందించడం ద్వారా ఈ ప్రాంత విద్యాభివృద్ధికి సహకరించాలని చిన్మయ మిషన్ ప్రతినిధులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు. చిన్మయ మిషన్ ఆధ్యాత్మిక గురువులు స్వామి మిత్రానంద (చెన్నై), స్వామి రఘువీరానంద (విశాఖపట్నం), ఇతర తమ సంస్థ ప్రతినిధులతో కలసి బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ఎండీ వారికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, శ్రీవాణి ద్వారా చేపడుతున్నసాహిత్య ఆధ్యాత్మిక కార్యకలాపాల గురించి వివరించారు. ఈ సందర్భంగా, ఏటా వంద శాతం ఉతీర్ణత సాధిస్తున్న శ్రీసిటీలోని చిన్మయ విద్యాలయ స్థాయి, సెక్షన్లు పెంచి, ఈ ప్రాంత విద్యార్థులకు మరింత ఉత్తమ ప్రమాణాలు కలిగిన విద్యను అందించాలని ఎండీ కోరారు. పై అంశాలపై సానుకూలంగా స్పందించిన స్వామీజీలు తప్పక వాటిని పరిశీలిస్తామన్నారు. శ్రీసిటీ పరిసరాలతో పాటు స్థానిక ఆరూరు సమీపంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, చెరివిలోని శిధిలావస్థలో వున్న శ్రీ చెన్నకేశవ ఆలయాన్ని స్వామీజీలు సందర్శించారు. శ్రీసిటీ నర్సరీని సందర్శించి అక్కడ పచ్చదనాన్ని తిలకించారు. పారిశ్రామిక ప్రగతిని ప్రశంసించడంతో పాటు శ్రీసిటీ ఎండీ కృషిని అభినందించారు.



# తెలుగు సాహితీ దిగ్గజం గుర్రం జాషువా

**ఇబ్రహీంపట్నం, జూలై 24 (వార్తా ప్రభ ప్రతినిధి):**– తెలుగు సాహితీ లోకంలో గుర్రం జాషువా ఒక దగ్గజం అని ప్రముఖ రచయిత అనిల్ డ్యానీ అన్నారు. జనవిజ్ఞాన వేదిక కొండపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 53వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక క్రాంతి హై స్కూల్ లో బుధవారం నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమాజ పురోగమన సంస్కృతి వైతాళికుడు – గుర్రం జాషువా అంశంపై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అపారమైన జ్ఞానంతో... కుల ఆధారిత వివక్ష కారణంగా ఎదుర్కొన్న పోరాటం ద్వారా జాషువా తన కవిత్వాన్ని విశ్వవ్యాప్త విధానంతో రాశాడని ప్రస్తుతించారు. సామాజిక ప్రయోజనాల కోసమే ఆయన రచనలు సాగాయని చెప్పారు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరుగుబాటు చేశారన్నారు. ఛీత్కారాలు ఎదురైన చోటే జాషువా సత్కారాలు పొందారని వివరించారు. అనంతరం జాషువా జీవిత చరిత్ర వీడియోను ప్రదర్శించారు. కార్యక్రమంలో విజయవాడ జాషువా సాంస్కృతిక వేదిక డి.వి.రాజు, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు వి.మురళీమోహన్, ఉపాధ్యక్షుడు పి.కామేశ్వరరావు, ఇబ్రహీంపట్నం ఎంఈవో సిహెచ్.పుష్పలత, మాజీ సర్పంచ్ వి.అమ్మాజీ, జేవీవీ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ చేపట్టిన పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు పశ్చిమ లోని రోడ్లు డ్రెయిన్లు తాగునీటి కుళాయిలను ఆధునికరించి అభివృద్ధి చేసే బాధ్యత ను తీసుకుంటామని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. జోనల్ కమిషనర్ బి రమ్య కీర్తన ఇతర అధికారులతో కలిసి బుధవారం 40వ డివిజన్లోని బ్యాంకు సెంటర్ కోళ్ల ఫారం రోడ్డు గాంధీ బొమ్మ సెంటర్ బాల భాస్కర్ రావు పేట తదితర ప్రాంతాలలో పర్యటించారు. రోడ్లు పారిశుధ్య నిర్వహణ డ్రెయిన్లు తీరును పరిశీలించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాల భాస్కర నగర్ లో వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలియజేయగా సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన వీధి దీపాలను ఏర్పాటు చేస్తామని ప్రత్తిపాటి శ్రీధర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వంలోని అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఖాళీ స్థలాలలో పేర్కొన్న చెత్తను తొలగించి డ్రెయిన్లు పూడిక తీసి మురుగునీరు సక్రమంగా పూర్తిస్థాయిలో పారుదల అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జోనల్ కమిషనర్ రమ్య ప్రియ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నివాసాల మధ్య చెత్తను వ్యర్థాలను వేస్తే జరిమానా విధిస్తామన్నారు. డ్రైయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా మురుగు వర్షపునీటిపారుదలకు ఆటంకాలు కలగకుండా చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో 40 డివిజన్ టిడిపి అధ్యక్షులు పి వి సుబ్బయ్య ఏ ఈ అహ్మద్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గ్రంథం ప్రసాద్ ఏఈ రవీంద్ర కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**ఇబ్రహీంపట్నం, జూలై 24(వార్తా ప్రభ ప్రతినిధి):**–ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పశ్చిమ ఇబ్రహీంపట్నంలో జరిగిన ఈ వేడుకలకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య హాజరై హఫీజ్ ఖాద్రీని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేయించి తినిపించారు. తేదేపా నాయకులు మరియు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొని హఫీజ్ ఖాద్రీ కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేతనకొండలో జరిగిన వేడుకల్లో బిజెపి నాయకులు హఫీజ్ ఖాద్రిను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# హారిగే వారి పెళ్లి వేడుకల్లో మండల టిడిపి నాయకులు గురు రాజ్



**నందవరం జూలై 24 (వార్తా ప్రభ ప్రతినిధి):**కర్నూలు జిల్లా నందవరం మండలంలో నందవరం గ్రామంలో ఎస్సీ కాలనీ లో జరిగిన హారిగే వారి వివాహ వేడుకలలో మండల నాయకులు గురు రాజ్ పాల్గొన్నారు పెళ్లి కుమారుడు ఏ ఆనందు ను ఎం, ఎస్తేరి నీ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్ శివ, భాష, రోగన్నా సంఘ పెద్దలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కాకినాడ కమిషనర్ భావన



కాకినాడ,జూలై 24 (వార్తాప్రభ) : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ గా ఐఏఎస్ అధికారి భావన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత కమిషనర్ జె.వెంకటరావు నూతన కమిషనర్ కు బాధ్యతలు అప్పగించారు. విధుల్లో చేరేందుకు వచ్చిన కమిషనర్ భావనకు బదిలీ పై వెళ్తున్న కమిషనర్ జే. వెంకటరావు, అదనపు కమిషనర్ సిహెచ్ .నాగ నరసింహారావు, వివిధ విభాగాధిపతులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ భావన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతమైన పరిపాలన అందించాలన్నదే తన ప్రధాన కర్తవ్యమన్నారు. ముఖ్యంగా ప్రజల కనీస అవసరాలైన మంచినీరు,పారిశుద్ధ్యం,ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేకప్రాధాన్యతనిస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని నాలుగు స్మార్టు సిటీలలో ఒకటైన కాకినాడకు కళలకు కాణాచిగా,ప్లాన్డ్ సిటిగా పేరుందని అలాంటి నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. దేశంలోనే కాకినాడ నెంబర్ వన్ స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఇక్కడ సమర్ధులైన,అనుభవజ్ఞులైన అధికారులు ఉన్నారని,అందరి సహకారంతో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ పి.సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు,డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, స్మార్టు సిటీ సూపరింటెండెంటు ఇంజనీరపి.వెంకటరావు, ఎంహెచ్వో డా.పృథ్వీ చరణ్, డీసీపీ హరిదాస్, ఏసిపి నాగశాస్త్రులు, ఎంహెచ్వో డా.పృథ్వీ చరణ్, మేనేజర్ కర్రి సత్య నారాయణ, ఏవో శిరీష్,ఈఈ మాధవి, ఉద్యాన సహాయ సంచాలకులు టివి శిరిల్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు, శానిటరీ సూపర్వైజర్లు సత్తెప్ప నాయుడు,రాంబాబు, రెవెన్యూ అధికారులు,డిఈలు,ఏఈ లు ఉన్నారు.

# అన్ని వర్గాలకు అనుకూలం కేంద్ర బడ్జెట్

● జనసేన సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ వెల్లడి



పెడన,జూలై 24 (వార్తాప్రభ) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ అన్ని వర్గాల వారికి అనుకూలంగా ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన లో తెలియచేసారు. బడ్జెట్లో ఏపీ కి అగ్ర పీట వేయడమే కాకుండా పోలవరానికి కూడా మోక్షం కలిగించే విధంగా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గత పది సంవత్సరాలుగా ఏపీకి రాజధాని లేని లోటు కనిపిస్తూనే ఉందని దీనికోసం అమరావతికి 15వేల కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని దాసరి అన్నారు. తెలుగు ప్రజల గుండెచప్పుడు పోలవరం ప్రాజెక్టు పూర్తికి కూడా నిధులు మంజూరు చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పటం స్వాగతించదగిన విషయమని అన్నారు. అదేవిదంగా విభజన చట్టం ప్రకారం హామీని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. చాలా కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం కూటమి విజయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పదంలో తీసుకువెళ్లడం ఖాయమని దాసరి అన్నారు.

# పరామర్శించిన ఎన్డీఏ కూటమి సభ్యులు



విస్సన్నపేట,జూలై 24 (వార్తాప్రభ) : మాజీ ఎంపీపీ మాగంటి కృష్ణమోహన్( చిట్టిబాబు) సంవత్సరికం సందర్భంగా కుటుంబ సభ్యుడైన బాబి ని పలువురు ఎన్ డి ఏ కూటమి పెద్దలు కలిసి మాగంటి చిట్టిబాబు స్వగృహంలో పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు మాట్లాడుతూ మాగంటి కృష్ణమోహన్ రాజకీయాలలో కొత్తగా శ్రీకారం చుట్టారని ఆయన మండల టిడిపి అధ్యక్షుడిగా ఎంపీపీగా నాడు మంచి పాలన అందించారు అన్నారు. పోల్ మేనేజ్మెంట్ లో ఆయనకు ఆయనే సాటి అని చెప్పారు. విస్సన్నపేట మండల తొలి టిడిపి ఎంపీపీగా చరిత్రలో ఆయన గుర్తుండిపోతారన్నారు. ఈనాడు ఆయన మన మధ్యన ఉండి ఉంటే ఎన్డీఏ కూటమి గెలుపుకు మహదానంద పడే వారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాటి తిరువూరు నియోజకవర్గ టిడిపి చీఫ్ ఎన్నికల ఇన్చార్జి కంచి కిషోర్, ఎన్ఆర్ఐ గిరి, సీనియర్ టిడిపి నాయకులు రాయల సుబ్బారావు పల్లెపాం రాంబాబు, అ అబ్బినేని మల్లికార్జునరావు, ముత్తంశెట్టి వంశి, కమతం సురేష్ కొంగల శ్రీను మాచిన అరవింద్ జొన్నాడ ముద్దుకృష్ణ, జనసేన నాయకులు నందమూరి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన మండల స్థాయి సీజనల్ వ్యాధుల నిరోధ ఫీవర్ సర్వే



విసన్నపేట,జూలై 24 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా దోమల వలన వ్యాపించే వ్యాధులు నివారణ కు గడప గడపకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించినట్లు మండల ఆరోగ్య అధికారి శ్రీనివాసరావు మీడియా సమావేశంలో తెలియజేశారు. తెల్లదేవరపల్లి హెచ్ డబ్ల్యు ఏరియా కొండ పర్వ పుట్రెల మారెమ్మ గుడి ఏరియా తదితర ప్రాంతాలలో గుంటలలో నిలువ నీరు లేకుండా ఉంచాలని వినియోగంలో లేని టైర్లు కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిలవకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తగు సూచనలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ కుమారి ఎస్ వి ఓ వలి మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం , జి.కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆధార్ అప్డేట్ సెంటర్ ను సందర్శించిన జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జి. మోహన్ బాబు.ఈ ఆధార్ అప్డేట్ సెంటర్లో ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి ఆరాతీశారు.చిన్నారికి కొత్తగా ఆధార్ నమోదు చేసిన రసీదు ను మోహన్ బాబు అందజేశారు.ప్రత్యేక అధికారి వెంట స్థానిక ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, పిడిఎస్ డిటి మాధవి లత, సచివాలయం ఎం ఎస్ కె లు ఉన్నారు.

-జి-కొండూరు,జూలై 24 (వార్తాప్రభ) :

# ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు సమగ్ర ప్రణాళిక - జిల్లా కలెక్టర్ షాన్ మోహన్




కాకినాడ,జూలై 24 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా యూ.కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామం కోతకు గురవుతున్న సముద్ర తీర ప్రాంత రక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి సమగ్ర ప్రణాళిక రూపకల్పనపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. డీఎఫ్ఓ ఎస్.భరణి, నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్-మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్, సైన్స్ (ఎన్.సీ.సీ.ఆర్) జాయింట్ సెక్రటరీ డా.రమణ మూర్తి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. నేమామం, ఉప్పాడ గ్రామాల్లో కోతకు గురవుతున్న సముద్ర తీర ప్రాంత, హెూప్ ఐలాండ్ ప్రాముఖ్యత, ఫిషింగ్ హార్బర్, కాకినాడ సీపోర్టు కార్యకలాపాలు, మడ అడవుల పరిరక్షణ, గత నలభై ఏళ్లుగా కోతకు గురైన తీరప్రాంతం,ఇతర ప్రాంతాల్లో సముద్రతీరం రక్షణకు చేపట్టిన చర్యలు, కాకినాడ పోర్టు నుంచి ఉప్పాడ వరకు తీరప్రాంతానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రాజెక్టులు వంటి అంశాలపై రెవిన్యూ, పంచాయతీ, రోడ్డు భవనాల, ఏపీఐఐసీ, కౌడా, సర్వే, మత్స్య, ఇరిగేషన్, చేనేత, టూరిజం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలను సముద్రపు కోత నుంచి కాపాడేందుకు అవసరమైన ప్రణాళికలు రూపకల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి తీర ప్రాంతలో వివిధ శాఖల ద్వారా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, భవిష్యత్తు అవసరాలు,తీర ప్రాంతంలోని వివిధ వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన సూచనలు తెలియజేయాలని అధికారులకు కలెక్టరు తెలిపారు. ఉప్పాడ సముద్రపు కోతకు గల కారణాలు, నివారణోపాయాలు, ఉప్పాడ తీరంలోనే సముద్రం ఎందుకు ముందుకు వస్తోంది? దీనికి గల కారణాలు,తీరాన్ని కోతకు గురి కాకుండా రక్షణ చర్యలపై ఎన్.సీ.సీ.ఆర్ జాయింట్ సెక్రటరీ డా.రమణ మూర్తి, ఇతర బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, ఉపాధి శిక్షణ అధికారి జి శ్రీనివాసరావు,రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కాంతు,జిల్లా మత్స్య శాఖాధికారి కరుణాకర్,ఏపీఐఐసీ జేడ్ఎం ఎం.రమణారెడ్డి,టూరిజం, కాలుష్య నియంత్రణ మండలి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి-జి.మోహన్ బాబు

● ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి గడ్డమణుగు గ్రామాన్ని సందర్శించిన మండల ప్రత్యేక అధికారి







జి.కొండూరు,జూలై 24 (వార్తాప్రభ) : పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎన్టీఆర్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జి.కొండూరు మండల ప్రత్యేక అధికారి జి.మోహన్ బాబు అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జి.కొండూరు మండల పరిషత్ అధ్యక్షులు వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, మండలంలోని 22 గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి,మండల స్థాయి ప్రజా ప్రతి నిధులు కలిసి బుధవారం మోహన్ బాబు గడ్డమణుగు గ్రామాన్ని సందర్శిం చారు.ముందుగా ఆయన గ్రామంలోని సచివాలయానికి చేరుకొని గ్రామంలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు.గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి రవీంద్ర కుమార్, ఎంపిటిసి సభ్యురాలు నూతక్కి అపర్ణ గ్రామంలోని ప్రధాన సమస్యలను మోహన్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఎస్టీ కాలనీ పక్కన ప్రధాన డ్రైనేజీకి రిటైనింగ్ వాల్ నిర్మించాలని,అలాగే అంగన్వాడీ భవనానికి ప్రహరీ గోడ, బీసీ కాలనీలో పక్కా డ్రైనేజీలు నిర్మించాలని కోరారు.అందుకు ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సమస్యలను పై అధికారు ల దృష్టికి తీసుకువెళ్తానని నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. అనంతరం గ్రామంలో డ్రైనేజీ లను పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకు న్నారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి త్రాగునీరు సరఫరా, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు,గ్రామ ప్రత్యేక అధికారి ఈశ్వరి దేవి,ఈఓపిఆర్ అండ్ ఆర్ డి భారతి, గ్రామపంచాయతీ కార్యదర్శి డి.రామకృష్ణ, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ, ఆర్ డబ్ల్యు ఎస్, ఆర్ అండ్ బి ఏఈఈ లు, వ్యవసాయం అధికారి, మండల విద్యాశాఖ అధికారి -1, మండల విద్యాశాఖ అధికారి-2, పి హెచ్ సి సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనిపించకుండా పోయిన ఉద్యోగి కుటుంబానికి న్యాయం చేయాలని వినతి

● బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ● డిఎంఅండ్ హెచ్ వో కార్యాలయం వద్ద నిరసన ● ఉన్నతాధికారులకు వినతి పత్రం సమర్పణ





కాకినాడ, జూలై 24 (వార్తాప్రభ) : కనిపించకుండా పోయిన కాకినాడ జిల్లా ఫైలేరియా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కాండ్రేగుల రాధాకృష్ణ గురించి, వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కోరింది. ఈమేరకు అసోసియేషన్ నాయకులు బుధవారం కలెక్టర్ షాన్ మోహన సగిలికి వినతిపత్రంను అందజేశారు. వాస్తవాలు ఏవైతే ఉన్నాయో ఎంక్వయిరీ చేసి సంబంధిత అధికారిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ్ మోహన్ రావు, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, జిల్లా మినిస్టీరియల్ అధ్యక్షులు బి వీరాజీ, కోశాధికారి రాజా కాకినాడ పట్టణ సంయుక్త కార్యదర్శి శివ ప్రసాద్, కే రమేష్ బాబు స్టేట్ కౌన్సిలర్ షేక్ అజీజ్లు పాల్గొని కాండ్రేగుల రాధాకృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# ఆపండి బాల్య వివాహాలు ఇది చట్టరీత్యా నేరం -స్పెషల్ ఆఫీసర్ పెద్దిబాబు





విస్సన్నపేట,జూలై 24 (వార్తాప్రభ) :బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని మన పరిసర ప్రాంతాలలో 18 సంవత్సరాల నిండకుండా ఏ బాలిక కైనా వివాహం జరుగుతుంటే 100, 10 98,112 ,181 ఫ్రీ కాల్ నెంబర్లకు దగ్గరలో ఉన్న ఐసిడిఎస్ సిబ్బందికి సమాచారం అందజేయవలసిందిగా ప్రత్యేక అధికారి పెద్ది బాబు 9,10 తరగతుల బాల బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివాహం చేసుకోవాలంటే మగపిల్లలలో 21 సంవత్సరంలు దాటాలని రేపటి భావి భారత పౌరులైన నేటి విద్యార్థిని విద్యార్థులు అయిన మీరు సమాజాన్ని సక్రమ మార్గంలో నడిపేందుకు దిక్సూచిలా నడుం కట్టాలని ఆయన తెలియజేశారు. బాల్య వివాహాలు జరిపించిన పురోహితులకు పాస్టర్లకు ఇతర మత పెద్దలకు పాల్గొన్న వారికి కూడా చట్ట ప్రకారం శిక్ష పడుతుందని అవగాహన కల్పించాలన్నారు. పుట్రెల జిల్లా పరిషత్ హైస్కూల్ , రామానగరం నందు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి నాణ్యతా పరిమాణాలు పరిసరాల పరిశుభ్రత ఆహారం తయారీలో మెలకువలు విద్యార్థిని విద్యార్థులు అభిప్రాయాలు వారికి అందిస్తున్న వివరాలు సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమారి, ఈవోపీఆర్డి ఝాన్సీరాణి, పుట్రెల హెచ్ఎం సౌభాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొండపర్వ ఆర్బికే సెంటర్ నందు మెడికల్ క్యాంపు పర్యవేక్షించారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవి అంజన్ కుమార్ యాదవ్ కి ఇవ్వాలి

● బీసీ నేత భేరి రామచంద్రర్ యాదవ్ డిమాండ్



తెలంగాణ,జూలై 24 (వార్తాప్రభ) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవి బీసీ నాయకుడైన మాజీ ఎంపీ యం అంజన్ కుమార్ యాదవ్ కి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర జై బీసీ రాష్ట్ర ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. కార్పొరేషన్ లలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ తగిన స్థానం కల్పించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ్ సామాజిక వర్గానికి చెందిన బీసీ నాయకులు మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ కి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని బీసీ సంఘాల తరఫున కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేస్తున్నా మన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ కుల గణన జరిపి 42 శాతం రిజర్వేషన్ కల్పించి, దామాషా పద్ధతిన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని, దామాషా పద్ధతిన రిజర్వేషన్ కల్పించాలని భేరి డిమాండ్ చేశారు.అంజన్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీని వీడకుండా సేవలందించిన సీనియర్ నాయకుడనీ, పిసిసి అధ్యక్ష పదవికి అర్హుడు అన్నారు. బీసీలకు సమూచిత స్థానం కల్పించితే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో తిరిగి ఉండదనీ భేరి పేర్కొన్నారు

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత సర్పంచ్ ప్రసన్న మౌనిక




కాజులూరు,జూలై 24 (వార్తాప్రభ) : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టాలని గొల్లపాలెం సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని గొల్లపాలెంలో స్వచ్ఛత వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ వద్ద,చీకట్ల వారి పేట గ్రామ సచివాలయం 2 వద్ద గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెల్లుబోయిన వేణు గోపాలరావు,ఆరోగ్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది , పంచాయతీ సిబ్బంది,మాజీ సర్పంచ్ పోతురాజు బాబురావు, అంగర కృష్ణ ,అంగన్వాడి వర్కర్లు , గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# కస్తూర్బా గాంధీ విద్యార్థుల ఆకలి కేకలు

● కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు..



ఎమ్మిగనూరు,జూలై 24 (వార్తాప్రభ) : కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసు కున్న విద్యార్థి సంఘ నాయకులు ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్, ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది లు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో మైనారిటీ కాలనీ లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో గత కొన్ని రోజులుగా విద్యార్థులకు అల్పాహారం, భోజనము సమయానికి అందించకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని దీనిపై ఆరా తీయగా, అక్కడ ఉండేటటువంటి వంట ఏజెన్సీ వారి మధ్యలో తగాదాల ఏర్పడడం వలన రెండు వర్గాలుగా విడిపోవడం జరిగిందన్నారు.వంట ఏజెన్సీ వారు ఈ తగాదా వలన ఎక్కువ సెలవులు పెట్టడం జరిగిందనీ, మిగిలిన వంట ఏజెన్సీ వారు 250 మంది విద్యార్థులకు వంట చేయడానికి సమయం సరిపోక విద్యార్థులకు సరైన సమయానికి భోజనాన్ని అందించలేకపోవడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఇకనైనా విద్యాధికారులు ఈ సమస్య పైన స్పందించి దీనిపైన విచారణ జరిపి తాగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈసమస్య పైన ఉద్యమ చెప్పడతామని వారు హెచ్చరించారు.

# పక్షవాతంతో బాధపడుతున్న బర్రె జోజికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న మానవత



హనుమాన్ జంక్షన్, జూలై 24 (వార్తాప్రభ) : పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి అర్థికసహాయం అందించి ఆదుకున్నారు హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు. బాపులపాడు మండలం కాకులపాడు గ్రామానికి చెందిన బర్రె జోజి గత కొంత కాలంగా పక్షవాతం తో బాధపడుతున్నాడు. విషయం తెలిసిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు పర్యవేక్షణలో 6,500 రూపాయలను బుదవారం అందించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నుండి 5,000/- రూపాయలు అందించగా మారుబోయిన కోటేశ్వరరావు 500 , వేగిరెడ్డి సూర్యనారాయణ 500, కూరేళ్ల సుబ్బాచారి 500, మొత్తం 6,500 రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం అందించారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రెసిడెంట్ గూడపాటి జయరామచంద్రరావు, ట్రజరర్ ఘంటా ఇందిరా దేవి, జాయింట్ సెక్రటరీ బి. శ్రీరామమూర్తి, జిల్లా ట్రజరర్ జన్యావుల వెంకట సత్యనారాయణ, వడ్డి రాజేశ్వరరావు, చెక్కా సుబ్బారావు, నారగాని కొండలరావు, ఆర్. సూర్యనారాయణ, ఏ. రాఘవేంద్రరావు, దయాల ప్రభాకరరావు, పి పి ఎస్ చలం, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొండలమ్మవారి ఆశీస్సులతో.. ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ వారికి శాస్త్రోక్తంగా ఆషాడ సారె సమర్పించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండాలమ్మ వారి దేవస్థానంలో ఆషాడమాసోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అమ్మవారికి శాస్త్రోక్తంగా ఆషాడ సారెను సమర్పించారు. ముందుగా అమ్మవారికి సమర్పించనున్న సారేను శిరస్సుపై ఉంచుకున్న ఎమ్మెల్యే రాము.. ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి సారెను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే రాము, టిడిపి నేతలకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి ఆశీర్వదించగా.. దేవదాయ శాఖ అధికారులు ఆలయ సాంప్రదాయ ప్రకారం ఎమ్మెల్యే రాము ఇతర నేతలను సత్కరించి అమ్మవారి ఫోటో, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కానూరి సురేష్ బాబు, గుడివాడ మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, వల్లభనేని వెంకట్రావు, ఈడే మోహన్, ఈడే సుబ్రహ్మణ్యం, గుడ్లవల్లేరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తోటా చిన్నారి, జిల్లా నాయకులు పేర్ని జగన్, వడ్లమన్నాడు మరియు గుడ్లవల్లేరు మండల టిడిపి, జనసేన పార్టీల నాయకులు, పలువురు రైతు సంఘాల పెద్దలు, మండల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ సినిమాను బ్యాన్ చేసిన కేంద్ర ప్రభుత్వం?



వార్తాప్రభ సినిమా..

నందమూరి బాలకృష్ణ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరంలేదు. తన తండ్రి, దివంగత నందమూరి తారకరామారావు వారసుడిగా సినీ పరిశ్రమలోకి ప్రవేశించి 50 సంవత్సరాలుగా పరిశ్రమలో కొనసాగుతున్నారు. అగ్ర కథానాయకుల్లో ఒకరిగా ఉండి అభిమానులను అలరిస్తున్నారు. తన కెరీర్ లో ఎప్పుడూ లేనివిధంగా అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టి తన 109వ సినిమాలో కూడా హుషారుగా నటిస్తున్నారు. దీనికి కొల్లి బాబీ దర్శకుడు. ఈ ఏడాది విజయ దశమికి విడుదల కాబోతోంది. 50 ఏళ్ల పూర్తిచేసుకోబోతున్న బాలయ్య వచ్చేనెల 29వ తేదీతో సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తిచేసుకోబోతున్న అరుదైన వ్యక్తిగా నిలవబోతున్నారు. ఈ సందర్భంగా తెలుగు చిత్ర పరిశ్రమ బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతోంది. బాలయ్య తొలి చిత్రం తాతమ్మ కల అనేక వివాదాలకు నిలయంగా నిలిచింది. దానికి సంబంధించిన విశేషాలను తెలుసుకుందాం. ఏదైనా ఒక వర్గం లేదంటే ఎవరివైనా మనోభావాలు దెబ్బతినేలా సినిమాను తీస్తే కేంద్ర ప్రభుత్వం లేదంటే రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాన్ చేసిన సందర్భాలు మనదేశంలో చాలావున్నాయి. పోటాపోటీగా నటించిన ఎన్టీఆర్-భానుమతి సీనియర్ ఎన్టీఆర్ తాతమ్మకలను స్వీయ దర్శకత్వంలో తీయడంతో పాటు ఆయనే హీరోగా, భానుమతి హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రం విడుదలై అర్థ శతదినోత్సవం జరుపుకున్న తర్వాత కేంద్రం బ్యాన్ చేసింది. దీనిపై ఎన్టీఆర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తర్వాత కేంద్రం సూచనలకు అనుగుణంగా కొన్ని మార్పు చేర్పులు చేసి 1975 సంక్రాంతికి మళ్లీ విడుదల చేసి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నారు. మళ్లీ విడుదలైనప్పుడు అదనంగా కలర్ ఓ పాటను కలపడంతోపాటు సినిమా చివరలో ముసలవ్వ భర్త పాత్రగా ఎన్టీఆర్ వృద్ధుడి పాత్రను అద్భుతంగా పోషించారు. భగవంతుడి నిర్ణయానికి వ్యతిరేకంగా ఉండకూడదు ఈ సినిమా అంత వివాదాలకు కారణమవడానికి కారణం ఏమిటంటే.. భగవంతుడు మనకి సంతానాన్ని ప్రసాదిస్తున్నాడు.. దానికి వ్యతిరేకంగా మనం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకోవడం అనేది విరుద్ధమని చెప్పింది. అంతేకాకుండా భూ గరిష్ట చట్టాన్ని కూడా ఈ సినిమా వ్యతిరేకించింది. ఈ రెండు అంశాల్లో ప్రధానంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల అంశాంపైనే కేంద్ర ప్రభుత్వం బ్యాన్ విధించింది. ఈ సినిమాలో ఎన్టీఆర్-భానుమతి పోటీపడి నటించారు. తర్వాత ఎన్టీఆర్-బాలయ్య నటించి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర సినిమా కూడా నిషేధానికి గురవగా అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ దీన్ని విడుదల చేయగా సంచలన విజయాన్ని అందుకుంది.

# కాలువల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను.. రైతన్నలు దగ్గరుండి పర్యవేక్షించాలి..

● గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు డ్రైన్ లో తూడు తొలగింపు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామంలోని వడ్లమన్నాడు డ్రెయిన్ లో జరుగుతున్న తూడు, కాడ తొలగింపు పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఎకరాకు సాగునీరు అందిస్తున్నామని.. అదేవిధంగా ఒక్క ఎకరా కూడా వర్షపు నీటితో మునగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఒక కోటి, 58లక్షల, 55వేల నిధులతో నియోజకవర్గంలోని 8 మేజర్ నీటి చానెల్స్ మరియు 90లక్షల, 30వేల నిధులతో 5 మేజర్ డ్రైనేజీ కాలువల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే రాము తెలియజేశారు. రైతన్నలందరూ శ్రద్ధ వహించి కాలువల్లో, డ్రైన్లలో పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం అయ్యేలా.. ఎక్కడికక్కడ రైతన్నలు తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో వడ్లమన్నాడు గ్రామ టీడీపీ నాయకులు, రైతు సంఘాల పెద్దలు, గుడ్లవల్లేరు మండల టిడిపి -జనసేన -బిజెపి పార్టీల నేతలు, కార్యకర్తలు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అతనితో పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అనుష్క..?

టాలీవుడ్‌లో ఉన్న స్టార్ హీరోయిన్ల.. జాబితాలో అనుష్క ముందు వరుసలో ఉంటుందనే చెప్పాలి. నాగార్జున నటించిన సూపర్ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయిన అనుష్క అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ముఖ్యంగా అరుంధతి సినిమాతో అనుష్క రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. తెలుగులో హీరోలతో సమానంగా అనుష్కకు మార్కెట్ ఉండటం అతిశయోక్తి కాదు. అయితే గత కొంతకాలంగా అనుష్క సినిమాలు చేయడం తగ్గించేసిందనే చెప్పాలి. జీరోసైజ్ సినిమాతో లావు పెరిగిన అనుష్క తరువాత బరువు తగ్గడానికి చాలా ప్రయత్నాలు చేసింది. దాదాపు 100 కేజీలకు పైగా బరువు పెరిగి షాకిచ్చింది. ఆవెంటనే నిశ్శబ్దం సినిమా కోసం బరువు తగ్గి మాములు స్థితిలోకి వచ్చింది. గతేడాది యంగ్ హీరో నవీన్ పోలిశెట్టితో కలిసి మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో అనుష్క ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. రీ ఎంట్రీ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది అమ్మడు. అనుష్క పరిశ్రమకు వచ్చి దాదాపు 19 ఏళ్ళు అవుతుంది. కథ నచ్చితే తప్పిస్తే అనుష్క సినిమా ఒప్పుకోదనే విషయం తెలిసిందే.అయితే తాజాగా అనుష్క తన కొత్త సినిమాపై అఫిషియల్‌గా ఎనౌన్స్‌మెంట్ చేసింది. 'ఖథానర్' అనే సినిమాలో నటించడానికి అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సినిమాతో అనుష్క మలయాళ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇండస్ట్రీకి వచ్చిన 19 ఏళ్ళ తర్వాత మొదటిసారి మలయాళం సినిమాలో నటించబోతుంది అనుష్క. ఇదిలా ఉంటే అనుష్క పెళ్లికి సంబంధించి అనేక వార్తలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. హీరో ప్రభాస్, అనుష్క ప్రేమలో ఉన్నారని, త్వరలోనే వీరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ అనేక కథనాలు వెలువడ్డాయి. అయితే తాము కేవలం స్నేహితులమే అని , తమ మధ్య ఎలాంటి బంధం లేదని వీరిద్దరు క్లారిటీ ఇచ్చారు. ఆ తర్వాత అనుష్క ఓ నిర్మాతను వివాహం చేసుకోబోతుందంటూ మరికొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా అనుష్క పెళ్లికి సంబంధించి మరో వార్త బయటకు వచ్చింది. అనుష్క ఓ బిజినెస్ మ్యాన్‌ను పెళ్లి చేసుకోవడానికి రెడీ అవుతుందనే వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ మారింది. ప్రముఖ వ్యాపార కుటుంబానికి చెందిన వ్యక్తిని అనుష్క ఫ్యామిలీ ఓకే చేసినట్టు సమాచారం. అయితే ఈ పెళ్లికి అనుష్క ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదని తెలుస్తోంది.

# సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేయాలి



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** బుధవారం పట్టణంలోని 8, మరియు 10 వార్డు నందు సగళ్ల సత్యనారాయణ, పడాల పూర్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక నమోదు కార్యక్రమం జరిగింది. గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బూరుగడ్డ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వాలను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని కార్యకర్తల క్రియా శీలక సభ్యత్వాలను గుడివాడలో అత్యధికంగా చేయాలని చెప్పారు. కార్యకర్తలకు ఎంతో ఉపయోగపడే ఈ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేయాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో కొదమల గంగాధరరావు, మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, సాయిన రాజేష్, సుంకర వెంకట్, తోట జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకటహర చతుర్ధశి పర్వదిన వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు కపిలవాయి అశోక్ శాస్త్రి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం.. హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహర చవితి రోజున శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఉద్యోగి శ్రీనివాస్, సిబ్బంది నారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో పిల్లల ఆరోగ్యము -పౌష్టికాహారం పై అవగాహన సదస్సు




**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** బుధవారం స్థానిక పాటిమీద ఉన్న త్రివేణి పబ్లిక్ స్కూల్ లో చిన్నపిల్లల తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యము - పౌష్టికాహారం మరియు పిల్లల దంత సంరక్షణ అనే అంశాలపై రొటేరియన్ డాక్టర్ మాగంటి శ్రీనివాస్, పీడియాట్రీషియన్ మరియు డాక్టర్ టి.రమ్య భావన, పీడో డాంటిస్ట్ లచే అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ టి.ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యం పై అవగాహన కలిగిస్తే, వారిని మంచి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దగలుగుతారని పేర్కొన్నారు. డాక్టర్ మాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆహారంలో కోడిగుడ్లను చేర్చితే వాళ్లకి మంచి బలమైన ఆహారం అవుతుందని.. అలాగే జంక్ ఫుడ్స్ సాధ్యమైనంత వరకు తగ్గించి మంచి పళ్ళు, కాయగూరలు ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. పీడో డాంటిస్ట్ డాక్టర్ టి.రమ్య భావన మాట్లాడుతూ చిన్న పిల్లలకు పాలపళ్ల వయసులోనే దంతాలపై మంచి అవగాహన కలిగి ఉండి పళ్ళను సంరక్షిస్తే వారికి శాశ్వత పళ్ళు చక్కటి ఆకృతిలోనూ, ఆరోగ్యంగానూ వస్తాయని, అలాగే ప్రతిరోజు పళ్ళకి బ్రష్ ఎలా చేయాలో చూపించి అవగాహన కలిగించారు. క్లబ్ మాటర్నటీ అండ్ చైల్డ్ హెల్త్ కమిటీ ఛైర్ డా.వై.లక్ష్మీ నర్మద మాట్లాడుతూ పిల్లలు మంచి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రెగ్నెన్సీ సమయం నుండే తల్లులు మంచి ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకుంటూ డాక్టర్లు సూచించిన మందులు వాడుకుంటూ ఉంటే ఆరోగ్యవంతమైనటువంటి పిల్లలు జన్మిస్తారని తెలిపారు. అంతేకాక చిన్నపిల్లలకు దంత వైద్య పరీక్షలు కూడా నిర్వహించి.. మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జి.కిరణ్ బాబు, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి జి.నరేష్, పూర్వ అధ్యక్షులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వై.రెడ్డియ్య చౌదరి, కె.రమణకుమార్, ఎ.సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎం. రమణమూర్తి, సభ్యులు ఎ.మహదేవ దేశాయ్, వి.డి.ఎస్.శంకర్, బి.శివ ప్రసాదరావు, ఎన్.వరప్రసాద్, డాక్టర్ ఎం.అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గౌరవం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

● గుడివాడ జనసేన ఇంచార్జి బూరగడ్డ..




**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పైన గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చేసిన కృషీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపయోగపడుతుందని అని అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవం పెంచే విధంగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్లో అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రతి ఏట 15 వేల కోట్లు ఇస్తామని కేంద్రం ప్రకటించడం.. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రజల నాడి పోలవరం అభివృద్ధి కేంద్రం చూసుకుంటామని ప్రకటించడం రైతుల పాలిట వరం అన్నారు. ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలియచేసారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేసిన విశేష కృషి వల్లనే కూటమి ప్రభుత్వం ఏర్పడటం, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పైన ప్రత్యేక దృష్టి పెట్టడానికి కారణం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కొదమల గంగాధర్ రావు, బుడమా రాజు, గునుకుల వినోద్, బూరగడ్డ వెంకటేశ్వర రావు, భాను, విశ్వేశ్వరరావు, వీర మహిళలు కళ్యాణి, సౌమ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# భూ యాక్ట్ అమలు లో కేంద్రం పునర్ పరిశీలన చేయాలి

● గుడివాడ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వడ్డాది రాజేష్



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా భూములు సర్వే చేయడానికి గతంలో బిజెపి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిందని మన రాష్ట్రంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రైతులకు ఇష్టం లేకపోయినా బలవంతంగా భూములు సర్వే చేయడం వలన వైయస్సార్సీపి పార్టీ అధికారం కోల్పోయిందని గుడివాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డాది రాజేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అదే యాక్ట్‌ని పేరు మార్చి భూఆధార్ పేరుతో మరల భూములను సర్వే చేయుటకు బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని గ్రామీణ భూభాగాలను ప్రత్యేక గుర్తింపు మరియు పట్టణ భూ రికార్డులను డిజిటలైజ్ చేయడానికి ప్రతి భూమికి భూ ఆధార్ ఒక యూనిట్ ల్యాండ్ పార్సిల్ ఐడెంటిఫికేషన్ నెంబర్ యు ఎల్ పి ఐ ఎన్ డేటా ఇస్తుందని అలాగే ఆస్తి సరిహద్దులను చూపించే కాడస్ట్రాల్ మ్యాపులు డిజిటలైజ్ చేస్తారని భూ రికార్డులను సక్రమముగా మెయింటెనెన్స్ ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేస్తారని నిన్న పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం ప్రకటించడం దారుణమని ల్యాండ్ టైటిల్ యాక్ట్ మొన్న జరిగిన ఏపీ అసెంబ్లీ సమావేశంలో తెలుగుదేశం కూటమి రద్దు చేసిన వెంటనే ఈ యాక్ట్ రావడం దారుణమని ఈ భూ యాక్ట్ అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పునర్ పరిశీలన చేయాలని వడ్డాది రాజేష్ కోరారు.

# జులై 31న పాలిటెక్నిక్ లలో మిగిలిఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

● సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు గణేష్ కుమార్



**విజయవాడ,జూలై 24 (వార్తాప్రభ) :** పాలిసెట్ తుది దశ కౌన్సిలింగ్ ముగిసిన నేపధ్యంలో మిగిలి ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ విధానంలో భర్తీ చేయనున్నట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, అడ్మిషన్ల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో మిగిలి ఉన్న సీట్లను పాలీసెట్ అర్హత కలిగిన, అర్హత లేని అభ్యర్థులచే అయా పాలిటెక్నక్ ల స్థాయిలో భర్తీ చేస్తారన్నారు. పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు ఖాళీ సీట్ల కోసం సంబంధిత పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌లను సంప్రదించి స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులను సమర్పించాలన్నారు. అయా పాలిటెక్నిక్ లలో అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను శాఖలు, క్యాటగిరీల వారీగా జులై 27న నోటీస్ బోర్డులో ప్రదర్శిస్తారన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు, నిర్ధేశించిన రుసుముతో జులై 31న వ్యక్తిగతంగా విద్యార్థులు సీటు ఆశిస్తున్న పాలిటెక్నిక్‌లకు హాజరు కావాలని కన్వీనర్ స్పష్టం చేసారు. పాలీసెట్ కౌన్సెలింగ్ ద్వారా ఇప్పటికే కేటాయింపు పొందిన, కోర్సులో ప్రవేశం తీసుకున్న అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్‌కు అర్హులు కాదన్నారు. ఈ స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించబోదని గణేష్ కుమార్ వివరించారు.

# నీటిపారుదల పితామహుడు 'జలప్రదాత' సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** గంగను స్వర్గం నుంచి భగీరథుడు భూతలానికి తెచ్చినాడన్న పురాణగాథ నిజమో కాదో కానీ, వృథాగా సముద్రం పాలైపోతున్న గోదావరీ జలాలను లక్షలాది ఎకరాల పంట పొలాలకు మళ్ళించిన అపర భగీరథుడు మాత్రం నిశ్చయంగా "సర్ ఆర్థర్ కాటన్" అని ఎటువంటి టెక్నాలజీ లేని నాటి బ్రిటీష్ కాలంలో రైతుల పడుతున్న కష్టాలను చూసి చలించి పోయిన ఈ బ్రిటిష్ సర్ ఆర్థర్ కాటన్ దొర ఒక గుర్రంపై అటవీ ప్రాంతంలో పర్యటించి ఒక బ్రిడ్జ్ నిర్మించేందుకు శ్రీకారం చుట్టారని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి.జె.ఎస్. కుమార్ తెలిపారు. ధవలేశ్వరం కాటన్ బ్రిడ్జ్ ఈ రోజు వేల ఎకరాలకు రైతులకు సాగునీరు అందుతుందంటే ఈ దొర పుణ్యమే అనడంలో ఏమాత్రం సందేహం లేదని వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ తెలిపారు. కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కె. ప్రసాద్ కళాశాలలోని సర్ ఆర్థర్ కాటన్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు అతివృష్టి, అనావృష్టితో అతలా కుతలమవుతున్న గోదావరి ప్రాంతాన్ని ధాన్యాగారంగా మలచి వందలాది గ్రామాలకు త్రాగునీరు అందించి గోదావరి వాసుల మదిలో అజరామరంగా సర్ ఆర్థర్ కాటన్ నిలిచి పోయారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు పులప మహేష్ సారధ్యంలో ఐ లవ్ గుడివాడ పై అవగాహన కార్యక్రమం



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** ఐ లవ్ గుడివాడ నినాదంతో శాసనసభ్యులు వెనిగండ్ల రాము ప్రతి వార్డ్ లోను అవార్డు టిడిపి జనసేన ఇన్చార్జిలు దగ్గరుండి ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కలిగించి క్లీన్ గుడివాడగా మార్చేందుకు కృషి చేయాలని సూచించిన మేరకు ఏడవ అవార్డు జనసేన మరియు టిడిపి నాయకులు స్థానిక ప్రజలతో మమేకమై ఐ లవ్ గుడివాడ కార్యక్రమం విస్తృతం చేసేలా డ్రైనేజీలను శుభ్రపరచడం రోడ్లను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ప్రజల కొరకు అనునిత్యం ఆలోచిస్తూ ప్రజల ఆరోగ్యం బాగుండాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు ఈరోజు తమ వార్డులో ఐ లవ్ గుడివాడ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించడం జరిగిందని జనసేన నాయకులు పులప మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, కే మోహన్, ఓలేటి రమేష్, జి చిన్నారావు, పి రమణ, ప్రసాద్, శ్రీను మరియు పి అప్పలనాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు కు ఘన స్వాగతం పలికిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర నేతలు




**హనుమాన్ జంక్షన్,జూలై 24 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలు మేరకు పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తి అవ్వటానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి నిధులకు హామీ పొంది ఢిల్లీ నుంచి విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు కు రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర టిడిపి నీరు చెట్టు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కవులూరు రాజా చంద్రమౌళి,చెన్నుపాటి శ్రీధర్ తదితరులు రైతు కండువా వేసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188